




# విజయభాను








విశాఖపట్నం, శనివారం 11-07-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 263 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# అందరికీ పథకాల ఫలాలు దక్కాలి

## ఆదివాసీ దినోత్సవం రోజునే పట్టాల పంపిణీ

## ఆర్వోఎఫ్ఆర్ పట్టాలపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం



అమరావతి: ఆర్వోఎఫ్ఆర్ పట్టాలపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం రోజున సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి, రెవిన్యూ, అటవీ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం రోజున పట్టాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన క్లెయిమ్‌లను పరిశీలించి గిరిజనులకు మేలు చేయాలని అధికారులకు సూచించారు. అటవీ భూములపై సాగు హక్కుల కోసం చాలా కాలంగా వేచి చూస్తున్న గిరిజనులకు ప్రయోజనం కల్పించాలన్నారు. అర్హత ఉన్న వారందరికీ సాగు హక్కులు కల్పించాలని ఆదేశించారు. పట్టాలు ఇచ్చాక ఆయా భూముల అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఆ భూముల్లో ఏం సాగు చేయాలన్న దానిపై కూడా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోవాలని సూచించారు. దీనిపై వ్యవసాయ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. దీని కోసం 'గిరిభూమి' పేరుతో పోర్టల్‌ను ప్రారంభిస్తున్నట్లు అధికారులు సీఎం వైఎస్ జగన్‌కు తెలిపారు.

**అందరికీ పథకాల ఫలాలు దక్కాలి**

ప్రభుత్వ పథకాల ద్వారా ఇంకా లబ్ధి పొందాల్సిన వారికి త్వరగా సాయం అందేలా చర్యల తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం అధికారులను ఆదేశించారు. గత నెలలో ఏపీ సర్కారు వైఎస్సార్ వాహన మిత్ర, జగనన్న చేదోడు, నేతన్న నేస్తం, కాపు నేస్తం పథకాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు నెల రోజుల మాత్రమే గడువు ఇచ్చారు. దీంతో ఇంకా లబ్ధి పొందాల్సిన వారికి పథకాలను వర్తింపజేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులకు సూచించారు. గతేడాది డిసెంబర్ తర్వాత మగ్గాలు ఏర్పాటు చేసుకున్న వారికి సైతం నేతన్న నేస్తం పథకాన్ని వర్తింపజేయాలని ఆదేశించారు.

## సౌర వెలుగుల్లో

# భారత్ కొత్త శిఖరాలకు..

## ఆసియాలోనే అతిపెద్ద సౌరవిద్యుత్ పార్కును ప్రారంభించిన మోదీ



రీవా: శుద్ధ ఇంధన రంగంలో ప్రపంచంలోనే ఆకర్షణీయ మార్కెట్‌గా భారత్ ఎదిగిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రీవాలో ఆసియాలోనే అతిపెద్ద సౌరవిద్యుత్ పార్కు ఏర్పాటైంది. 750 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పార్కుని శుక్రవారం ప్రారంభించిన మోదీ.. దీన్ని జాతికి అంకితం చేశారు. దీంతో మధ్యప్రదేశ్ శుద్ధ, సౌర ఇంధనానికి కేంద్రంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. సౌర శక్తి శుద్ధమైన, భద్రతమైన, భరోసా కల్పించే ఇంధనమని ఈ సందర్భంగా మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తితో సౌర విద్యుత్ ఉత్పత్తిలో ఐదు అగ్రశ్రేణి దేశాల సరసన భారత్ నిలిచిందన్నారు.

పర్యావరణహిత విద్యుత్ వినియోగానికి ప్రోత్సహిస్తూ.. దేశవ్యాప్తంగా 36 కోట్ల ఎల్ఈడీ బల్బులను అందజేశామని ప్రధాని తెలిపారు. దీంతో డిమాండ్ పెరిగి ఉత్పత్తి పెరిగిందని.. తద్వారా ఆరేళ్లలో వాటి ధర పదింతలు తగ్గాయని వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో విద్యుత్ రంగానిది చాలా కీలక భూమిక అని వివరించారు. అభివృద్ధిలో భారత్ కొత్త శిఖరాలకు ఎదుగుతున్న కొద్దీ మన ఆశలు, ఆకాంక్షలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. అదే స్థాయిలో మన చమురు, విద్యుత్ అవసరాలు కూడా పెరుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ రంగంలోనూ స్వయం సమృద్ధి సాధించడం చాలా కీలకమన్నారు. రూ. 4,500 కోట్లతో రీవా సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ పార్కులోని

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1608 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో శుక్రవారం కొత్తగా 1608 కరోనా కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో 21,020 సాంపిల్స్‌ను పరిక్షించగా అందులో 1576 కేసులు ఏపీలో నమోదవ్వగా, మిగతా 32 కరోనా కేసులు ఇతర

తరువాయి 2లో..






# నిర్మలా సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ



ఢిల్లీ: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో ఏపీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చ జరిపారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డితో మంత్రి భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్, నీతి ఆయోగ్ అధికారులను బుగ్గన రాజేంద్రనాథ్ కలవనున్నారు. బుగ్గన వెంట ఏపీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు అజేయ్ కల్లం, ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఉన్నారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో భేటీ అనంతరం బుగ్గన రాజేంద్రనాథ్ మీడియాతో మాట్లాడుతూ

తరువాయి 2లో..

# జులై 15న ఏపీ కేబినెట్ భేటీ


అమరావతి: ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం కానుంది. వెలగపూడిలోని సచివాలయంలో వచ్చే బుధవారం జరిగే కేబినెట్ భేటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, కోవిడ్ నియంత్రణ చర్యలపై మంత్రి మండలి చర్చించనున్నట్టు సమాచారం. ఇక గత నెల 11న జరిగిన భేటీలో వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాలకు కేబినెట్ ఆమోదం వేసిన సంగతి తెలిసిందే. వీటితోపాటు

తరువాయి 2లో..



















# సమీకృత వ్యవసాయ లాబ్ కు శంకుస్థాపన చేసిన శాసన సభాపతి





శ్రీకాకుళం : అమదాలవలస వలస మార్కెట్ మార్కెట్ యార్డ్ ఆవరణలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో వ్యవసాయ ప్రయోగశాల భవనంకు రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం శుక్రవారం శంకుస్థాపన చేశారు. రైతులకు మంచి సాంకేతిక సలహాలు అందించాలని శాసన సభాపతి అన్నారు. విత్తనాల నాణ్యత లోపంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ధ్రువీకరణ చేసిన విత్తనాలను సరఫరా చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆమదాలవలస మండలం తోటాడ పంచాయితీ లో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంలో సభాపతి తమ్మినేని సీతారాం ఎరువులు పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజును రైతు దినోత్సవంగా ప్రకటించిన తొలి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజే రైతులకు ఉచిత విద్యుత్ పై మొదటి సంతకం చేసి రైతుల మీద ఆయనకున్న అభిమానం చూపించారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ చేసి రైతుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా క్రింద రైతులకు ప్రతి సంవత్సరం రూ.13,500 జమ చేసి రైతుల మీద ఎంత గౌరవం ఉందో చూపిస్తున్నారని తెలిపారు. ఎరువులు, విత్తనాలు - ఇలా ప్రతి పథకం ఇంటి వద్దకే చేరే విధంగా రూపకల్పన చేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డి అన్నారు. గతంలో ఎరువులు, విత్తనాల కోసం లైన్ లో రైతులు ఉండేవారని చెప్పారు. మనం పండించే పంటలు నిల్వ ఉంచుకోవడం కోసం రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముందుగానే పంటలకు మద్దతు ధర ప్రకటిస్తున్నారని, దీనివలన దళారీ వ్యవస్థను కట్టడి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు పండించే పంటలు విక్రయించుకోవడానికి రాబోయే రోజుల్లో గ్రామాల్లోనే జనతా బజార్లు ప్రారంభిస్తున్నారని తెలిపారు. పాలన గ్రామాల్లోనే ఉండాలని గట్టిగా నమ్మిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రైతులకు కూడా ఒక కార్యాలయం ఉండాలని ఆ కార్యాలయమే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలుర క్రికెట్ సంఘం అధ్యక్షులు తమ్మినేని చిరంజీవి నాగ్, తమ్మినేని శ్రీరామ్ మూర్తి, బొడ్డేపల్లి రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి కె. శ్రీధర్, నాలుగు మండలాల ఏడిలు, ఏవో లు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకల్ క్రైసిస్ గ్రూప్ ఏర్పాటు

శ్రీకాకుళం : జిల్లాలో ప్రమాదకర రసాయన పరిశ్రమల భద్రత, సురక్షిత అంశాలపై చేపడుతున్న చర్యలను పరిశీలించుటకు లోకల్ క్రైసిస్ గ్రూప్ ( స్థానిక ప్రమాదాల నివారణ పరిశీలన బృందం) ను జిల్లా కలెక్టర్ జె నివాస్ ఏర్పాటు చేసారు. ఈ బృందం రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన పనిచేస్తుంది. ఇందులో భాగంగా శుక్ర వారం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ అధ్యక్షతన ఆర్.డి.ఓ కార్యాలయంలో సమావేశమైంది. కర్మాగారాల చట్టము, కర్మాగారాల చట్టాలకు అనుబంధ చట్టాలైన మానుఫ్యాక్చర్ స్టోరేజి, ఇంపోర్ట్ ఆఫ్ హజార్డస్ కెమికల్స్ రూల్స్, కెమికల్ ఆక్సిడెంట్ రూల్స్ తదితర చట్టాలకు అనుగుణంగా కర్మాగారాలు తీసుకున్న చర్యలను పరిశీలిస్తుంది. ఈ బృందానికి కర్మాగారాల తనిఖీ అధికారి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఈ బృందంలో సభ్యులుగా అగ్నిమాపక అధికారులు, పోలీసు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, అరబిందో ఫార్మా లిమిటెడ్, ఆంధ్రా ఆర్గానిక్స్ లిమిటెడ్, స్మార్ట్ కెమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఎన్.ఏ.సి.ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, డా.రెడ్డీ లేబొరేటరీస్ లిమిటెడ్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధిగా ఆర్ట్స్ ఎన్‌జిఓ, ఇద్దరు వైద్యులు, ఇద్దరు కెమికల్ ట్రాన్సుపోర్టర్లు, ఇద్దరు సోషల్ వర్కర్లు ఉంటారు. కెమికల్ ఎమర్జెన్సీ జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలలో చైతన్యం తీసుకురావటం కోసం అవగాహన సధస్సుల నిర్వహణపై సభ్యులు ప్రధాన చర్యలు చేపడతారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ ఎం.వి.రమణ మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. మాక్ డ్రిల్ లో క్రైసిస్ సభ్యులు, ప్రభావిత ప్రాంతాల ప్రజలను బాగస్వాములను చేయాలని సూచించారు. పైడి భీమవరం ప్రాంతంలో క్రైసిస్ గ్రూప్ కొరకు ప్రత్యేకంగా ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.వి.వి.ఎస్.నారాయణ మాట్లాడుతూ లోకల్ క్రైసిస్ గ్రూప్ ఆవశ్యకతను వివరించారు. కర్మాగారాల తనిఖీ అధికారి మరియు సభ్య కార్యదర్శి పైడి చిన్నరావు మాట్లాడుతూ సభ్యుల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. క్రైసిస్ బృందం సభ్యులు ఎన్.సన్యాసి రావు మాట్లాడుతూ ప్రభావిత ప్రాంతాలలో గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు పౌర రక్షణ (సివిల్ డిఫెన్స్), రెడ్ క్రాస్ ద్వారా శిక్షణ కల్పించి ప్రజల్లో తగు అవగాహన చర్యలు చేపట్టవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఎచ్చెర్ల అగ్నిమాపక ఇన్స్పెక్టర్ శ్రీను బాబు, రణస్థలం అగ్నిమాపక అధికారి పోలినాయుడు, డాక్టర్ రెడ్డీ లాబ్ ప్రతినిధి డా.సుమన్, సామాజిక కార్యకర్తలు డి.విజయ్ కుమార్, శ్రీమతి సౌమ్య, సి.హెచ్ .అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే 8 ఏళ్ళు శిక్ష తప్పదు



మధురవాడ : బెల్ట్ షాపులు నిర్వాహకుల పై ఏపి ప్రభుత్వం ఉక్కు పాదం మోపనుంది, విచ్చల విడిగా అక్రమంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్ముతున్న వారికీ ఇక పై 8 సంవత్సరాలు శిక్ష పడేలా కొత్త చట్టం చేసిందని పీఎంపాలెం సిఐ రవి కుమార్ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగ సిఐ మాట్లాడుతూ ఏపీ ఎక్సైజ్ యాక్ట్ 1968 చట్టాన్ని సవరణ చేయడం జరిగిందని. ఈ చట్టంలో సెక్షన్ 34 ప్రకారం నేరానికి పాల్పడిన వ్యక్తులకు గతంలో మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడేదని, ఇకమీదట కొత్త చట్టం ప్రకారం బెల్ట్ షాప్ లు నిర్వహిస్తే 8 సంవత్సరాలకు శిక్షను పెంచిందని. కావున ఈ చట్టం క్రింద నేరానికి పాల్పడిన వ్యక్తులను ఏపీ ఎక్సైజ్ యాక్ట్ 2020 ప్రకారం బెల్టుషాపులు నివాహకులను అరెస్టు చేసి రిమాండ్కు పంపుతామని తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## సౌర వెలుగుల్లో భారత్ కొత్త శిఖరాలకు..

మూడు విభాగాల్లో 250 మెగావాట్ల చొప్పున విద్యుదుత్పత్తి జరగనుంది. ఈ ప్రాజెక్టులో 24 శాతం విద్యుత్‌ను ఢిల్లీ మెట్రోకు సరఫరా చేయనున్నారు.

**భారత్ ఆదర్శం: ఐరాస**

కరోనా సంక్షోభ సమయంలోనూ సౌరవిద్యుత్‌ను ప్రోత్సహిస్తూ భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అన్నారు. 2020లో ప్రపంచవ్యాప్తంగా వృద్ధి నమోదు చేసే రంగం కేవలం పునరుత్పాదక ఇంధన రంగమేనని ఆయన అభిప్రాయపడ్డారు. 'క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ సమ్మిట్' పేరిట గురువారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కరోనా సంక్షోభం నుంచి కోలుకునే దిశగా ప్రపంచ దేశాలు తయారు చేస్తున్న ప్రణాళికల్లో పునరుత్పాదక ఇంధన రంగానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఈ సందర్భంగా ఆయన వాపోయారు. ఈ విషయంలో ఒక్క భారత్ మాత్రమే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 2050 నాటికి భూమిని కర్బన ఉద్గారాలరహిత గ్రహంగా మార్చాలని పిలుపునిచ్చారు.

## నిర్మలా సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ



పోలవరం ప్రాజెక్టు, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, విభజన చట్టంలోని అభివృద్ధి పథకాలకు నిధులు, పీడీఎస్, జీఎస్టీ బకాయిల మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. రాష్ట్రానికి చేయూత ఇచ్చేందుకు అదనంగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని చెప్పారు. "అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంపై ముఖ్యమంత్రి ఇచ్చిన వివరణలు కేంద్రానికి ఇచ్చాం. 3,500 కోట్ల రూపాయల రీయంబర్స్‌మెంట్ చేయాల్సి ఉంది. పోలవరం త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఖర్చుపెట్టి రీయంబర్స్‌మెంట్ అడుగుతోంది. కోవిడ్ కారణంగా నిధుల విడుదలలో కొంత ఆలస్యం ఉంది. విభజన చట్టం ప్రకారం రెవెన్యూ లోటు నిధుల తో కొత్త ప్రాజెక్టులకు ఉపయోగిస్తాం. జీఎస్టీ బకాయిలు 3500 కోట్లు రావాలని" బుగ్గన తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ లో రాష్ట్రానికి 40 శాతం ఆదాయం పడిపోయిందని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ని కలిసి పోలవరం నిధులను విడుదల చేయాలని అడుగుతామని మంత్రి బుగ్గన చెప్పారు. "గత ప్రభుత్వం ప్రత్యేక హోదాను వదిలిపెట్టి ప్యాకేజీకి మార్చుకుంది. ప్యాకేజీలో స్పష్టత లేక ఈఏపీ నిధులు అంటూ అయోమయాన్ని సృష్టించింది. నిజానికి ఈఏపీ అనేది రెగ్యులర్ గా జరిగే ప్రక్రియ నూతన పథకాలకు కేంద్రం నుంచి గ్రాంట్లు, రెవెన్యూ లోటు నిధులు, కేంద్ర ఆర్థిక సంస్థ నుంచి అప్పుల ద్వారా నిధులను సేకరిస్తాం. క్యాపిటల్ వర్క్ కోసం అప్పులు చేయక తప్పదని" మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు.

**జులై 15న ఏపీ కేబినెట్ భేటీ**

ఇళ్లపట్టాలు, గృహనిర్మాణాల మార్గదర్శకాల్లో మార్పులు చేర్పులకు, గుంటూరు, శ్రీకాకుళం, మచిలీపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో 282 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల ఏర్పాటుకు కేబినెట్ అంగీకారం తెలిపింది.

## ఏపీలో కొత్తగా 1608 కరోనా కేసులు

రాష్ట్రాల నుంచి వచ్చినవారివి ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా కేసులు సంఖ్య 25, 422కి చేరింది. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్యశాఖ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. గడిచిన 24 గంటల్లో కరోనా నుంచి కొత్తగా 981 మంది డిశ్చార్జి కాగా .. మొత్తం కోలుకున్న వారి సంఖ్య 13,194గా ఉంది. తాజాగా కరోనాతో మరో 15 మంది మృతి చెందడంతో రాష్ట్రంలో మరణాల సంఖ్య 292కు చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 11,936 యాక్టివ్ కేసులుగా ఉన్నాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో నిర్వహిస్తున్న కరోనా వైద్య పరీక్షలు 11లక్షల మార్కును దాటాయి. ఇప్పటివరకు 11,15,635 మందికి కరోనా వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి మిలియన్‌కు 20,892 మందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# 'అది.. కొవిడ్ కంటే ప్రమాదం'

### కజఖ్‌స్థాన్‌లోని చైనా రాయబార కార్యాలయం ప్రకటన

కజఖ్‌స్థాన్: ఇప్పటికే కరోనాతో బెంబేలెత్తిపోతున్న ప్రపంచాన్ని రోజుకో కొత్త రోగం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా కుదిపేస్తుండగానే.. కొత్తగా జీ-4, బ్యుబానిక్ ప్లేగు వంటివి ప్రజల్ని మరింత కలవరానికి గురిచేస్తున్నాయి. తాజాగా కజఖ్‌స్థాన్‌లో మరో కొత్త వ్యాధి బయటపడ్డట్లు అక్కడి చైనా రాయబార కార్యాలయం తెలిపింది. జాగ్రత్తగా ఉండాలంటూ ఆ దేశంలోని చైనా పౌరుల్ని అప్రమత్తం చేసింది. ఈ మేరకు గ్లోబల్ టైమ్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. వివరాల్లోకి వెళితే..

కజఖ్‌స్థాన్‌లో గుర్తుతెలియని న్యుమోనియా వల్ల ఈ ఏడాది ఆరంభం నుంచి 1,772 మంది మరణించారు. ఇందులో 628 మంది ఒక్క జూన్‌లోనే మృత్యువాతపడ్డారు. వీరిలో చైనా పౌరులు కూడా ఉన్నారు. ఈ మేరకు అక్కడి చైనా రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం వీచాట్ ద్వారా ప్రకటన విడుదల చేసింది. ఈ కొత్త న్యుమోనియాతో బాధపడుతున్న వారిలో మరణాల రేటు కొవిడ్-19తో పోలిస్తే చాలా ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఈ కొత్త వ్యాధికి కొవిడ్-19తో పోలికలు ఉన్నట్లు ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేనట్లు తెలుస్తోంది. కజఖ్ నుంచి చైనాలోకి ఈ వ్యాధి రాకుండా జాగ్రత్తపడాలని చైనాలోని ఆరోగ్య నిపుణులు అక్కడి ప్రభుత్వాన్ని కోరారు. చైనాకు చెందిన 'షిన్‌జియాంగ్ వీగర్' అనే స్వయంప్రతిపత్తి గల ప్రాంతం కజఖ్‌స్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న విషయం తెలిసిందే.

అయితే, ఈ న్యూమోనియాను చైనా రాయబార కార్యాలయం గుర్తు తెలియనిదిగా పేర్కొనడానికి గల కారణాలపై మాత్రం స్పష్టత లేదు. కజఖ్‌స్థాన్ మాత్రం అధికారికంగా కేవలం న్యుమోనియాగా మాత్రమే పేర్కొంటోంది. దీనికి సంబంధించి చైనా వద్ద ఇంకా ఏమైనా లోతైన ఆధారాలు ఉన్నాయా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇక దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో)కు సమాచారం ఇచ్చారా.. లేదా.. అన్న విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. కజఖ్‌లో ఉన్న చైనా పౌరులు అప్రమత్తంగా ఉండాలని.. కొత్త వ్యాధి బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాత్రమే రాయబార కార్యాలయం సూచించింది.

# ఆ ప్రాంతాల్లోనే గాలిలో వైరస్ వ్యాప్తి!

**కొత్త డేటా రిలీజ్ చేసిన డబ్ల్యూహెచ్‌వో**

**ఇండోర్ ప్రదేశాలు, వెంటిలేషన్‌లేని ప్రాంతాల్లోనే ఆస్కారం**

**లక్షణాలున్న వారినుంచే వ్యాప్తి ఎక్కువ**

**స్పష్టత నిచ్చిన ప్రపంచ ఆరోగ్య సంస్థ**



లండన్: కరోనా వైరస్ గాలిద్వారా వ్యాపిస్తోందన్న వాదన గత కొన్నిరోజులుగా మొదలైన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతూ దాదాపు 200మందికిపైగా శాస్త్రవేత్తలు ప్రపంచ ఆరోగ్య సంస్థకు లేఖ రాశారు. పరిశీలన అనంతరం గాలిద్వారా వైరస్ వ్యాపించే అవకాశాన్ని అంగీకరించిన డబ్ల్యూహెచ్‌ఓ, కొన్ని పరిస్థితుల్లో మాత్రమే ఇది సాధ్యమని స్పష్టం చేసింది. ముఖ్యంగా రెస్టారెంట్లు, బృందగానం చేసే ప్రదేశాలు, వ్యాయామ తరగతులు నిర్వహించే ప్రదేశాల్లో మాత్రమే వైరస్ గాలిలో వ్యాపించే అవకాశాలను అధ్యయనాలు సూచిస్తున్నాయని తెలిపింది. వైరస్ సోకిన వ్యక్తులు మాట్లాడటం, దగ్గినప్పుడు తుంపరులు కొంతశాతం గాలిలో ఉండిపోతాయని ఆస్ట్రేలియా, అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు వాదిస్తున్నారు. ఈ సందర్భంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, అధికారులు దీన్ని పరిగణనలోకి తీసుకొని కఠినమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిలోభాగంగా డబ్ల్యూహెచ్‌ఓ కూడా కరోనాకు సంబంధించిన మార్గదర్శకాలను సవరించాలని కోరారు. అయితే, ఈ వైరస్ గాలిలో వ్యాపిస్తోందన్న వాదనను గత కొంతకాలంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ తోసిపుచ్చుతూనే ఉంది. కేవలం అత్యవసర పరిస్థితుల్లో రోగులను శ్వాస యంత్రాలపై ఉంచే సందర్భాల్లో మాత్రమే వైరస్ అలా వ్యాపిస్తోందని వాదిస్తోంది. తాజాగా దాన్ని పున:పరిశీలించిన అనంతరం వైరస్ కొన్ని ప్రాంతాల్లో గాలిలో వ్యాపించే ఆస్కారం ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌ఓ స్పష్టం చేసింది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే ఇండోర్ ప్రదేశాలు, ఎక్కువ వెంటిలేషన్ లేని ప్రాంతాల్లో వైరస్ సోకిన వ్యక్తుల నుంచి ఇది మరింతమందికి వ్యాపించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని తెలిపింది. వీటితోపాటు వైరస్ సోకిన వ్యక్తులు తిరిగిన ప్రదేశాలు లేదా ఇండోర్ ప్రదేశాల్లో ప్రజలు సన్నిహితంగా మెలగడం వల్ల వైరస్ వ్యాప్తిచెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొంది.

**ఎసింప్టమేటిక్ కేసులతో వ్యాప్తి తక్కువే..!**

ఎసింప్టమేటిక్(లక్షణాలు కనిపించని) వ్యక్తులతోనూ వైరస్ వ్యాప్తి పెరుగుతున్నట్లు అభిప్రాయపడుతున్న శాస్త్రవేత్తల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. వైరస్‌ని వ్యాప్తి చేయగల సామర్థ్యం ఎసింప్టమేటిక్ వ్యక్తులలో ఉన్నప్పటికీ, ఇది చాలా అరుదు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మరోసారి స్పష్టం చేసింది. ప్రస్తుతం లక్షణాలు లేనివారి నుంచి వైరస్ సంక్రమణ సమాజంలో ఏస్థాయిలో ఉందో నిజంగా ఇప్పటివరకు తెలియదని డబ్ల్యూహెచ్‌ఓ అభిప్రాయపడింది. ఎక్కువశాతం వైరస్ సోకిన వ్యక్తులు దగ్గు, తుమ్మినప్పుడు వచ్చే తుంపరుల ద్వారానే వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు మరోసారి స్పష్టం చేసింది.

## కొండచరియలు విరిగిపడి 44మంది గల్లంతు!

కాఠ్‌మాండూ: నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల ధాటికి కస్కీ జిల్లాలో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ ఘటనల్లో ఇప్పటికే 12మంది మృతిచెందగా మరో 19మంది వాటిలో చిక్కుకుపోయినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు.

శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగి నివాస స్థలాలపై పడడంతో చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో చాలామంది వాటికింద చిక్కుకుపోయినట్లు సమాచారం. ఇప్పటివరకు 44మంది గల్లంతైనట్లు గుర్తించామని, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

శిథిలాల మధ్య గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా పొఖారా పట్టణానికి సమీపంలోని సారంగ్‌కోట్, హేమ్‌జాన్ ప్రాంతాల్లో ఎక్కువగా కొండచరియలు విరిగి పడినట్లు అధికారులు వెల్లడించారు. మ్యాగ్డీ జిల్లాలోనూ కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరో 12మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## జీవో 463 ముగింపు తేదీ పొడిగింపుకై విజ్ఞప్తి



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం 300 చ॥గ॥లోపు ప్రభుత్వం స్థలం ఆక్రమించుకొని ఉన్న స్థలం మరియి ఇండ్లు క్రమబద్దీకరణ నిమిత్తం 2019 నవంబర్‌లో 463 జీవోను విడుదల చేసింది. ప్రస్తుతం నివాసం ఉంటున్న భూములు క్రమబద్దీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. కాని విశాఖనగరంలో మార్చి 5వ తేదీ నుండి ధరఖాస్తులు మీసేవలలో తీసుకోవడం ప్రారంభించారు. మార్చి 22నుండి లాక్‌డౌన్ ప్రకటించడంతో ఈ మూడునెలలు ఈసేవ కేంద్రాలు పనిచేయలేదు.

ఈ జీవో వచ్చినట్టు ఎవ్వరికీ తెలయని కారణంగా నగరంలో ఎక్కువమంది ధరఖాస్తు చేసుకోలేదు. తెలుసుకున్నవారు ఈసేవకు వెళ్ళినా ప్రయోజనం లేకపోయింది. సర్వర్‌లోపం, ప్రభుత్వ ఈసేవలకు మాత్రమే ఈ లింక్ ఇవ్వడం తర్వాత లాక్‌డౌన్ వంటి కారణాల వల్ల ధరఖాస్తు చేసుకోలేకపోయారు.

కాని విశాఖ నగరంలో గత 20 సంవత్సరాలుబట్టి నివాసం ఉంటూ ఇంటిపన్నులు, కరెంటు బిల్లులు కడుతూ ఎటువంటి హక్కులు లేకుండా ఉన్న ఇళ్లు చాల మంది ఉన్నారు. వీరిలో 300చ॥గ లోపు ఉన్నవారే ఎక్కువ ఉన్నారు. పేద ప్రజలు, మధ్యతరగతి వారికి ఇది మంచి అవకాశం.

కావున తమరు జోక్యం చేసుకొని ఈ జీవోను చివరి తేది జూలై 31వరకు పొడిగించాలని, అర్హులందరికీ మరోసారి అవకాశం కల్పించాలని కోరుచున్నాం.

# సామాజిక సేవకు నిదర్శనం నర్సు




విశాఖ సిటీ : కేజీహెచ్ పర్యవేక్షకు డాక్టర్ జి. అర్జున యావత్ ప్రపంచంలో సామాజిక సేవకు వైద్య రంగంలోని నర్సు నిదర్శనమని కేజీహెచ్ పర్యవేక్షకు డాక్టర్ జి. అర్జున అన్నారు. ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2020 నర్సు ప్రత్యేక సంచికను శుక్రవారం ఆంధ్రవిశ్వకళాపరిషత్ యూజీసీ అకడమిక్ స్టాఫ్ కళాశా సమావేశ మందిరంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాల్లో ఎవరెవరూ ఏవిధమైన సేమ చేస్తున్నప్పటికీ వైద్య రంగంలోని నర్సుకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని చెప్పారు. ముఖ్యంగా కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో వైద్యుతో పాటు, నర్సు చేస్తున్న సేవను వెకట్టలేమన్నారు. కుటుంబా కంటె రోగు చెంతనే ఎక్కువ సమయం గడుపుతూ ప్రాణాను పణంగా పెట్టి నర్సు చేస్తున్న సేమ ఎంతో అమ్యూమైనవని అర్జున చెప్పారు. వీరి సేవను గుర్తించిన నిఘా వారపత్రిక ముద్రించిన ప్రత్యేక సంచికకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. పత్రిక నిర్వహణ అనేది వ్యాపార ధకృదం కాకుండా సామాజిక సేవా భావంతో ముద్రించడం అభినందనీయమని పత్రిక సంపాదకుడు కె. వెంకట వేణును అభినందించారు. యూజీసీ ఎమిరటస్ ప్రొఫెసర్ ఆచార్య బళ్ల అప్పారావు మాట్లాడుతూ నర్సుకు ఆదరణ పెరుగుతోందని, ఈ కోర్సు చేస్తున్న వారికి మంచి అవకాశాలున్నాయని ఆదిశగా ప్రభుత్వా అవసరమైన కోర్సును అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. నిఘా వార పత్రిక ముద్రించిన నర్సు ప్రత్యేక సంచికలో ఉపయోగించిన తొగు పద్నా తొగు దనానికి ఉట్టిపేడేలా ఉన్నాయని అప్పారావు చెప్పారు. ఏయూ మానవ వనరు అభివృద్ధి విభాగం అచార్యుడు ఎన్ఏడీ పాల్, ఏపీ న్యాయవాదు సంఘం (బీసీ ) వర్గా ప్రధాన కార్యదర్శి ఎ. గోపాకృష్ణు మాట్లాడుతూ నేడున్న పరిస్థితుల్లో పత్రిక నిర్వహణ అనేది కష్టంగా కూడుకున్న వేళ నిఘా వార పత్రిక సంపాదకుడు సాహసం చేసి అ పుస్తకాన్ని ముద్రించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఈ పుస్తకానికి ప్రశంసు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. నిఘా వారపత్రిక సంపాదకుడు, ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె. వెంకటవేణు మాట్లాడుతూ ప్రభుత్వ పథక్నా, తదితర అంశాతో కూడిన మరో రెండు పుస్తక్నా ముద్రణ దశలో ఉన్నాయని చెప్పారు. ఏపీ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ విశాఖ అధ్యక్షుడు హేమసుందర్, టీఎన్ఎస్ఎఫ్ శేషు, ఏయూ బీసీ వర్గా నాయకుడు పితాని ప్రసాద్ తదితయి పాల్గొన్నారు.

# ఉమాశిరీషకు ఏయూ డాక్టరేట్



విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగపు పరిశోధక విద్యార్థిని లోకిరెడ్డి ఉమా శిరీషకు ఆంధ్ర విశ్వ విద్యాలయం పిహెచ్ డిని ప్రకటించింది. సంబంధిత ఉత్తర్వులను ఉప కులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో నేడు ఉమాశిరీషకు అందించారు. ఆచార్య డా.గజ్జా మోహన్‌బాబు పర్య వేక్షణలో జరిపిన ఈ పరిశోధన కొలకలూరి ఇనాక్ నవలలు స్త్రీ చైత న్యం' అనే అంశంపై ఈ పరిశోధన సాగింది.

# ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డు కొమ్మాది సమీపంలో గల అమరావతి నగర్ లో జనసేనా వార్డు అభ్యర్థి పోతిన అనురాధ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వచ్చిన మాస్క్ మరియు సామజిక దూరం పాటిస్తూ వ్యాధి నుంచి కాపాడుకోవాలని కోరారు. ప్రస్తుతం వున్న పరిస్థితులలో ఆటోలో ఇద్దరు లేక ముగ్గురు ప్రయాణికులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యాధి నిరోధిక శక్తీ పెంచే ఆహరం తీసుకోవాలని, అప్పుడే మనమందరం వ్యాధి నుంచి కాపాడుకోగలమని అన్నారు.ఇదే విధంగా ప్రతి ఒక్క దాత ముందుకు వచ్చి ఆటో కార్మికులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పోతిన నానాజీ,వార్డు అధ్యక్షుడు సంతోష్ నాయుడు,నాగోతి ప్రకాష్,వాండ్రసి శ్రీను,పోతిన అనిల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల ద్వారా కోవిడ్ - 19 నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలి

## జివియంసి కమిషనర్ జి.సృజన



విశాఖపట్నం : నగరంలో చేపడుతున్న కోవిడ్ - 19 నియంత్రణ విదులు ఇకముందు వార్డు సచివాలయాల కార్యదర్శులు ఆధ్వర్యంలో చేపట్టిందుకుగాను తగు చర్యలు చేపట్టాలని జివియంసి కమిషనర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. వి.ఎం.ఆర్.డి.ఏ. చిల్లన ఎంగా సమావేశపు మందిరంలో, కార్పోరషన్ ప్రధాని విధాపు అరుదులు, జోనల్ కమిషనర్లు, పర్యవేకక ఇంజనీర్లు, వార్డు ప్రత్యేకాధికారులతో సమావేశమయ్యారు. వైరస్ నియంత్రణలో భాగంగా, వ్యాధి సోం వీసులు గుర్తించిన తర్వాత చేపట్టవలసిన వింద నిదులను ఇకముందు వార్డు సవాలయాల కార్యాలయాలు ద్వారా నిర్వహించాలని అందుకుగాను, వివిధ శాఖల వాలు కార్యదర్శులకు వెంటనే తగు శతు ఇచ్చి విధులు అప్పగించాలని ఆదేశించారు. ముందుగా గుర్తించి, ఆస్పత్రికి పంపిన తర్వాత, ప్రాథమిక, ఏకండరీ కాంట్రాక్టులను గుర్తించి విధులను వార్డు మెన్యూ కార్యదర్శి / మహిళా పాటలు/సుంకేము కార్యదర్శుల ద్వారా చేయాలని ఆదేశించారు.ట్యాంటు కోసే మ్యూసింగు చేయు విధులను వార్డు ప్లానింగ్ ఎమినిటీస్ కార్యదర్శుల ద్వారా చేపట్టాలన్నారు. ఆయా కంట్మెంటు లోని పరిధి స్థాయిని ఏవిధంగా చేపట్టాలో తు సూచనలు ఇచ్చారు. కంటైన్మెంటు జోన్లలో నిర్వహించి, గృహాల సర్వలన్న చేపట్టి బాధ్యతలను ఆయా వార్డు సచివాలయాల పరిధిలో గల వార్డు కావలు కార్యదర్శులు/వాలంటీర్లు వి.ఎస్.ఎం.లకు అప్పగించాలన్నారు. ముఖ్యంగా ఈ చర్యలో ప్రధానమైన విధి అయిన కాటారులను గుర్తించే విధులను అతి జుగురూకంతో నిర్వహించాలన్నారు. ప్రాథమిక కాంటాక్టులను, సెకండరీ కాంటాక్టులను ఏ విధంగా గుర్తించాలని కన్మెంటు కోసి బృందంలోని బ్యాక్టరయిన డా. జీఎస్, బా, తీరప్రియ కుట్టంగా అధికారులకు వివరించాడు. ఈ సూచనలను తుద, తప్పకుండా, సంబంధిత కార్యదర్శులను వెంటనే సమావేశపర్చి, పూర్వకంగా అందించాలని అందడు లోనల్ కమిషనర్లను, జి.వి.ఎ.సి. కమిషనర్ ఆదేశించారు. వార్డు అడ్మిన్ కార్యదర్శి ఎడ్యుకించిన కార్యదర్శులు ఈ ప్రక్రియలో భాగంగా, సచివాలయాల నేవల్ అధికారులు విధులు నిర్విర్తించి, సంబందిత డేటాను ఆన్ లైన్లో నమోదు చేసే బాధ్యతలను అప్పగించాలని ఆమె ఆదేశించారు.

## సచివాలయం కూల్చివేత ఆపేయండి : హైకోర్టు

వార్త 4లో

## ఏపీ మంత్రి కుమారుడికి కరోనా పాజిటివ్.. ఆందోళనలో శ్రేణులు

నరసన్నపేట : మంత్రి ధర్మాన కృష్ణదాసు కుమారుడికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. మంత్రి తరపున కుమారుడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. దీంతో ఆయనకు కరోనా సోకినట్లు తెలుస్తోంది. కుమారుడికి పాజిటివ్ రావడంతో నిన్నటినుంచి మంత్రి కృష్ణదాసు హెూం క్వారంటైన్‌కు వెళ్లిపోయారు. బుధవారం ఆముదాలవలసలో జరిగిన వైఎస్ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎంపీ విజయసాయిరెడ్డి కూడా పాల్గొన్నారు. దీంతో స్పీకర్ తమ్మినేని కూడా హెూం క్వారంటైన్‌కు వెళ్లారు. 15 రోజుల పాటు క్యాంపు కార్యాలయాలకు రావద్దంటూ ఇప్పటికే మంత్రి, స్పీకర్ కార్యకర్తలకు సూచించారు. మంత్రి కుమారుడికి పాజిటివ్ రావడంతో ఆయనతో తిరిగిన కార్యకర్తలు కూడా భయాందోళనకు గురవుతున్నారు.

## పూజారి తాళ్లపూడి భాస్కరరావు కన్నుమూత

విజయనగరం: ఎనిమిది సార్లు పైడితల్లి అమ్మవారి సిరిమానును అధిష్టించిన పూజారి తాళ్లపూడి భాస్కరరావు అనారోగ్యంతో కన్నుమూశారు. సిరిమాను అధిరోహించిన పూజారిగా ఆయన గుర్తింపు పొందారు. భాస్కరరావు మృతితో విజయనగరంలో విషాదం అలుముకుంది.

2009- 2016 మధ్య కాలంలో శ్రీపైడితల్లమ్మ సిరిమానును భాస్కరరావు అధిరోహిం చారు.

# అరసవల్లి రెండవ రోజు హుండీ ఆదాయం రూ.8,40,344



అరసవిల్లి : అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి హుండీలను రెండవ రోజు లెక్కించగా 8,40,344/- రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో వి. హరి సూర్య ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9గంటలకి అనివెట్టి మండపం లో కోవిద్-19 నిబంధనలు పాటిస్తూ లెక్కింపు ప్రారంభించామన్నారు.

కేవలం 40 మందితో లెక్కింపు జరిపామని తెలిపారు.అలాగే బంగారం 10గ్రాములు, వెండి 650గ్రాములు వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసి రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, పాలక మండలి సభ్యులు మండవల్లి రవి, మండల మన్మథరావు, యమజాల గాయత్రి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జీ. ప్రసాద్ బాబు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీడిన విశాఖ కిడ్నాప్ కేసు మిస్టరీ

విశాఖపట్నం: రియల్‌ఎస్టేట్ వ్యాపారి సురేష్ కిడ్నాప్ కేసు మిస్టరీ వీడింది. నిందితులు పల్లపు ప్రసాద్, ప్రతాప్‌రెడ్డిలను విశాఖ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వ్యాపార లావాదేవీలు, రైస్ పుల్లింగ్ వ్యవహారాలే కిడ్నాప్‌నకు ప్రధాన కారణమని తేలింది. విశాఖ కమిషనర్ ఆర్‌కే మీనా కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు.

ఆయన మాట్లాడుతూ.. 'రియల్‌ఎస్టేట్ వ్యాపారి సురేష్‌ను నలుగురు కిడ్నాప్ చేసి రూ.5 కోట్లు డిమాండ్ చేశారు. కత్తి, తుపాకీతో సురేష్‌ను బెదిరించారు. డబ్బులు లేవని బంగారం ఉందని అతను కిడ్నాపర్లకి చెప్పాడు. సురేష్ తనభార్యకి ఫోన్ చేసి బంగారం తీసుకు రమ్మన్నాడు. అతని భార్య బంగారం తీసుకువచ్చిన తర్వాత భార్యాభర్తలు గొడవలు పడ్డారు. అదే సమయంలో సురేష్ కొడుకు డయల్ 100 కి ఫోన్ చేశాడు. పోలీసులు రంగంలోకి దిగడంతో నిందితులు పారిపోయారు.

నిందితులు పల్లపు ప్రసాద్ (ఎ 1), ప్రతాప్‌రెడ్డి (ఎ 2)లను అరెస్టు చేశాం. ఈ కేసులో మొత్తం ఏడుగురి పాత్ర గుర్తించాం. మిగిలిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. అరెస్ట్ అయినవారిపై రైస్ పుల్లింగ్ తో పాటు పలు కేసులు ఉన్నాయి. నిందితులలో కొంతమందితో సురేష్ కి రైస్ పుల్లింగ్ ద్వారా పరిచయం ఉంది. సురేష్ పైన కూడా కేసులు ఉన్నాయి.

కేసులతో పాటు డబ్బులు ఉన్నవ్యక్తిని కిడ్నాప్ చేస్తే త్వరగా డబ్బులు వస్తాయని నిందితులు ఊహించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రసాద్ పై మూడు కేసులు ఉన్నాయి. మరో నిందితుడు ప్రతాప్‌రెడ్డిపై నాలుగు కేసులు ఉన్నాయి. గతంలో ప్రసాద్ కూడా రైస్ పుల్లింగ్ వ్యవహారంలో కిడ్నాప్ కి గురై మోసపోవడంతో ఈజీ మనీ కోసం అదే మార్గాన్ని ఎంచుకున్నాడు.


# హెూమ్ క్వారంటైన్ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేత



భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ 2వ వార్డు లోని వలందపేట గ్రామం లో కరోనా కేసు రావడం వలన ఇరవై కుటుంబాలను హెూమ్ క్వారంటైన్ లో ఉంచడం జరిగినది. ఆ కుటుంబాలకు శుక్రవారం రెండో వార్డు కార్పొ రేటర్ అభ్యర్థిని శిల్లా సరళ రాణి కరుణాకర్‌రెడ్డి ఆర్థిక సహాయం తో నిత్యవసర వస్తువులు అందజేశారు.

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నిత్యా వసర వస్తువులు అందజేసినందుకు అక్కడ ప్రజలు శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# అటకెక్కిన వైన్‌షాప్ ఉద్యోగులకు పని కల్పించాలి




మధురవాడ : మహా విశాఖ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం ఎండాడ జనసేన పార్టీ ఆఫీసులో డా.సందీప్ పంచకర్ల ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగ యూనియన్ నాయకులు మాట్లాడుతూ విశాఖలో ఇప్పటివరకు 39 ప్రభుత్వ మద్యం షాపులు మూసివేయడంతో సుమారు 200 మంది ఉద్యోగాన్ని కోల్పోయి రోడ్డునపడ్డారని ఆవేదన వ్యక్తం చేసారు, ఇదే విధంగా రానున్న 2 సంవత్సరాలలో రాష్ట్రం మొత్తం మీద 3000 మంది రోడ్డున పడతారని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినట్టే ఇచ్చి వాటిని తొలిగించడం చాలా బాధాకరం అని అన్నారు. అలాగే వీరిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగాల్లో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ విషయం పై సందీప్ మాట్లాడుతూ ఈ సమస్యని తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణయ్య. శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తర రైల్వే**

**టెండరు ప్రకటన**

**ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లు ఆహ్వానం**

భారత రాష్ట్రపతి తరపున ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజరు, ఉత్తర రైల్వే, న్యూఢిల్లీ -110001 వారు క్రింద పేర్కొన్న ఐటమ్‌ల సరఫరాకై ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతిన ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

| క్రమ సంఖ్య | టెండరు నెం. | సంక్షిప్త వివరణ | పరిమాణం | గడువు తేదీ |
|---|---|---|---|---|
| 1 | 05201468 | 1.ఎయిర్ వాల్వ్ సీటు ఇన్‌సెర్ట్<br>2.ఎగ్జాస్ట్ వాల్వ్ సీటు ఇన్‌సెర్ట్ | 1757 నెంలు<br>2443 నెంలు | 03.08.2020 |
| 2 | 11193802 | అల్యూమినియం చెకర్డ్ షీటు | 9762 కెజియస్ | 03.08.2020 |
| 3 | 20193120 | గ్లాస్ ఫైబర్ బ్యాగు ఫిల్టర్ | 1015 నెంలు | 10.08.2020 |
| 4 | 19190680A | పూర్తి బ్రేక్ లైనింగ్ (బ్రేక్ ప్యాడ్) | 1498 సెట్ | 10.08.2020 |

గమనిక : 1.విక్రేత్‌లు IREPS వెబ్‌సైటు అనగా www.ireps.gov.in ను వివరాలకై చూడగలరు.
2. మ్యాన్యువల్‌ఆఫర్లు అనుమతించబడవు.
టెండరు ప్రకటన నెం.08/2020-2021 తేది: 10-07-2020 1536/2020

**వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు**

**56వ బెటాలియన్ ఐటిబి పోలీసు దళం**
**విపిఓ-పండలపాక, ఆనందపురం (మండలం)**
**జిల్లా- విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) - 530052**

**వేలం ప్రకటన**

56వ బెటాలియన్ ఐటిబిపి, పండలపాక, విశాఖపట్నం (ఎపి), వద్ద తేది 21-07-2020న 10.00 గంటలకు బహిరంగ వేలం ద్వారా ఈ యూనిట్ యొక్క 605 లీటర్లు కాలిన నూనె మరియు 1418 కేజీల ఇఎఫ్‌సి (ఎంప్టీ ఫైర్ కేస్-బ్రాస్) విక్రయించదలిచారు.

ఎ) ఆసక్తి గల బిడ్డర్లు వేలంలో పాల్గొనేందుకు సమయానికి చేరుకోగలరు. 09.30 గంటల తర్వాత ప్రవేశము అనుమతించబడదు. ప్రతి బిడ్డరు రూ.33,000/-(ముప్పైమూడు వేలు మాత్రమే) ధరావత్తు క్రింద పైస్టోర్ వేలంలో పాల్గొనేందుకు చెల్లించవలెను.

బి) బిడ్డరు ఖాళీ సంచులు మరియు పీపాలు కాలిన నూనె మరియు కేసులు ఖాళీ చేసేందుకు తెచ్చుకొనవలెను.

సి) బిడ్డు సాధించిన బిడ్డరును తప్పించి ఇతర బిడ్డర్లందరికీ ధరావతు వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడును.

డి) అధిక బిడ్డింగు వేసిన బిడ్డరు బిడ్డు యొక్క మొత్తం నగదు మరియు విశాఖపట్నంకు వర్తించు అమ్మకపు పన్నును సేల్స్ ట్యాక్స్ కార్యాలయం, విశాఖపట్నం వద్ద జమ చేయవలెను. అధిక మొత్తం బిడ్డు వేసిన బిడ్డరుకు బిడ్డు చెందును. మరియు బిడ్డు సాధించిన బిడ్డరు బిడ్డు నగదును వెంటనే చెల్లించవలెను.

బిడ్డును అంగీకరించిన బిడ్డరు వేలంలో సాధించిన వాటికి 24గంటలలో తీసుకొని వెళ్ళవలెను.

ఇ) 56వ బెటాలియన్ ఐటిబి పోలీసు కమాండెంట్ ఏ సమయంలోనైనా ఎటువంటి కారణం తెలుపకుండానే వేలమును రద్దు చేయు సర్వహక్కులు కల్గి వున్నారు.

కమాండెంట్
56వ బెటాలియన్, ఐటిబి పోలీసు

davp 19112/11/0042/2021

# విజయభాను

## సంపాదకీయం

### పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబ డుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభు త్వం చేపడుతున్న చర్యలు ఎంతో మేలు చేస్తున్నాయి. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది.

## 'నా 20 ఏళ్ల సర్వీసులో ఇలాంటి వ్యక్తిని చూడలేదు'



విజయవాడ : తక్కువ స్థాయిలో కరోనా లక్షణాలు ఉన్నవారిని కోవిడ్ కేర్ సెంటర్లకు తరలిస్తామని కోవిడ్ 19 టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ కృష్ణబాబు వెల్లడించారు. , ఇప్పటివరకు 76 కోవిడ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో మూడు వేల కోవిడ్ కేర్స్ ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత దశలో ప్రతి జిల్లాలో అయిదు వేలకు పెంచుతామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాకు కోటి రూపాయలతో కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కోవిడ్ కేర్ సెంటర్లలో ఎక్స్‌రే, అంబులెన్స్, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 74 కోవిడ్ ఆస్పత్రుల్లో 5874 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. అయితే కొన్ని కోవిడ్ సెంటర్లలో ఆహారం బాలేదన్న ఫిర్యాదులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వచ్చాయన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లలో ఫుడ్ సరఫరాలో ఐఆర్‌టీసీ వాళ్ళ సలహా తీసుకుని పంపిణీకి రెడీ అవుతున్నామని పేర్కొన్నారు. ఫుడ్ విషయంలో వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామని, మొత్తం ఆరు అంశాలపై వారి అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. డెవలప్‌మెంట్‌కు సంబంధించి జాయింట్ కలెక్టర్‌కు పర్యవేక్షణ బాధ్యతలు అ?ప్పగించామమన్నారు. కొన్నిచోట్లా పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఈనెల 15 లోపు పంపిచాలని, జూన్ 30 వరకు సంబంధించిన బిల్స్ అన్ని క్లియర్ చేస్తామని తెలిపారు. 'రోజుకు అయిదు వందలు రూపాయలు పేషెంట్‌కు ఖర్చు చూస్తున్న సీఎం జగన్ చాలా గ్రేట్. నా 20 ఏళ్ల సర్వీసులో ఇలాంటి వ్యక్తిని చూడలేదు. ఇక ఇతర రాష్ట్రాలు నుంచి, బయట నుంచి వచ్చే వారిని 10శాతం మాత్రమే పరీక్షలు చేస్తున్నాం. గ్రామ సెక్రటేరియట్, వార్డు సెక్రటేరియట్ పరిధిలో పర్యవేక్షణ చేసే విధంగా మార్పులు తీసుకువస్తున్నాం. 13 నుంచి 15 వేల మంది పైగా ఇతర రాష్ట్రాలు నుంచి వస్తున్నారు. 13 వేల మంది ఇతర దేశాలు నుంచి రోజుకు నాలుగు చార్టెడ్ ఫ్లైట్స్ ద్వారా అవకాశం ఇచ్చాము. విశాఖలో రెండు, విజయవాడలో రెండు విమానాలకు అవకాశం ఇచ్చాము. గల్ఫ్ దేశాలు నుంచి ఎక్కువగా వచ్చేవారిలో రాయలసీమ ప్రాంతం వాళ్ళు ఉన్నారు. వీరు తిరుపతి విమానాశ్రయంలో దిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని కోవిడ్-19 టాస్క్‌ఫోర్స్ కమిటీ చైర్మన్ కృష్ణబాబు తెలిపారు.

## సచివాలయం కూల్చివేత ఆపేయండి : హైకోర్టు



హైదరాబాద్: సచివాలయ భవనాల కూల్చివేత పనులు సోమవారం వరకు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కూల్చివేత పనులు నిలిపివేయాలని కోరుతూ పి.ఎల్.విశ్వేశ్వరరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ప్రస్తుతం ఉన్న సచివాలయ ప్రాంతంలో కొత్త నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రస్తుత సచివాలయ భవనాలను కూల్చివేసి కొత్తగా నిర్మించాలని భావించింది. అయితే ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పిటిషన్లను విచారిస్తూ వచ్చిన ఉన్నత న్యాయస్థానం ఇటీవల ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెల్లడించింది. కొత్త సచివాలయ భవనం నిర్మాణం కోసం ప్రస్తుత భవనాల్ని కూల్చివేసేందుకు గ్రీన్ సిగ్నల్ దీంతో ప్రభుత్వం కూల్చివేత ప్రారంభించింది. అయితే తాజాగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో పనులు నిలిచిపోనున్నాయి.

## ఐసీఎస్ఈ, ఐఎస్ఈ పరీక్ష ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కౌన్సిల్ ఫర్ ద ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ (సీఐఎస్‌సీఈ) 10వ తరగతి, ఐఎస్‌సీ 12వ తరగతి ఫలితాలను ఐసీఎస్ఈ విడుదల చేసింది. పదో తరగతిలో 99.34 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. 12వ తరగతిలో 96.84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఐసీఎస్ఈ వెల్లడించింది. ఫలితాలను ఐసీఎస్ఈ వెబ్‌సైట్ https://www.cisce.orgని ఓపెన్ చేసి తెలుసుకోవచ్చు. కాగా.. ఈ సంవత్సరం 85,611 మంది విద్యార్థులు ఐఎస్‌సీ పరీక్షలకు హాజరవ్వగా 2,798 విద్యార్థులు ఫెయిలయ్యారు. ఐసీఎస్ఈ పరీక్షలకు 2,07,902 మంది హాజరవ్వగా 99.34 శాతంతో రికార్డు స్థాయిలో 2,06,525 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

## అవినీతిపై సమరం

కవి సమయం

మబ్బు కమ్మి ఆకాశం నిశీధికి నెలవైంది
దట్టంగా అలుముకున్న అమాసపు చీకట్లు
సమాజ ప్రగతికి ప్రతిబంధకాలౌతుంటే
నిద్రాణమైన వ్యవస్థలో జీవచ్ఛవంగా కాలం వెళ్లబుస్తామా?
లేక చైతన్యపు పాంచజన్యాన్ని పిడికిట పట్టి సమరశంఖారావం చేద్దామా?
ఇంతలో..
ఆ చీకట్లను చీల్చేందుకు ఓ వృద్ధవరేణ్యుడు
చైతన్య జ్యోతిని చేతపట్టి దిశానిర్దేశం చేస్తున్నాడు
కదలండి ఉపేక్షించక తన అడుగుల్లో అడుగేస్తూ..
అవినీతి చీకట్లను తుదముట్టించేందుకు!
తునాతునకలుగా చేసి అవినీతి భూతాన్ని
ఆనవాళ్లు మిగల్చకుండా భూస్థాపితం చేద్దాం
వేల వెన్నెలల వెలుగుల్లో నవ్య జగతిని నిర్మిద్దాం
పదండి ముందుకు.. పదండి తోసుకు..
వడివడిగా కదం కలుపుదాం..
అవినీతి రహిత సమాజాన్ని స్థాపిద్దాం..

...కవితా రచన
కెవిఎస్.నరసింహం

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : షష్టి ప.12.44; పూ.భా.ఉ.5.42; ఉత్తరాభాద్ర పూర్తి; సా.వ.4.16ల 6.02.

శనివారం 11-07-2020

**మేషం** : విహారయాత్రల్లో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం తప్పవు. దైవ, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. స్త్రీలకు చుట్టుప్రక్కల వారినుంచి సమ స్యలు ఎదురవుతాయి. **వృషభం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసు కుంటారు. ఆత్మీయుల రాక సంతోషం కలిగిస్తుంది. రేపటి గురించి ఆలోచనలు సాగిస్తారు. ఒకానొక సందర్భంలో మీ కుటుంబీకుల ధోరణి అసహనం కలిగి స్తుంది. **మిథునం** : రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ లక్ష్యం నెరవేరుతుంది. ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకోవటం వల్ల విమర్శలు తప్పవు. కుటుంబీకులు, ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా పడతాయి. అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో చికాకులు తప్పవు. ఎండుమిర్చి ధరలు అధికమవుతాయి. పాత మిత్రులను కలుసుకుంటారు. **కర్కాటకం** : నిరుద్యోగులు బోగస్ ప్రకటనలవల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. ఆసక్తికరమైన విషయాలు చర్చిస్తారు. స్త్రీలకు పనిభారం అధికం అవుతుంది. ఉద్యోగస్తులు విశ్రాంతి పొందుతారు. దూర ప్రయాణాలలో మెలకువ వహించండి. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికం అవుతాయి. కొత్త రుణాలకు ప్రయత్నాలు చేస్తారు. **సింహం** : ఆర్థికంగా అభివృద్ధి పొందుతారు. ఆత్మీయుల నుంచి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. ప్రతి విషయంలోను అత్యంత జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాల గురించి చర్చిస్తారు. స్త్రీలు షాపింగ్ విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించండి. వాహనం నడుపుతున్నప్పుడు మెలకువ వహించండి. **కన్య** : పత్రికా సంస్థల్లోని వారికి ఒత్తిడి, పనిభారం అధికం. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. ఖర్చులు అధికం. ప్రముఖుల కోసం వేచియుండక తప్పదు. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి. ఏ పనిమీదా ఆసక్తి అంతగా ఉండదు. **తుల** : మీ ఆలోచనలు క్రియారూపంలో పెట్టండి. టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాల్లోని వారికి శుభదాయకం. అవివాహితులు శుభ వార్తలు వింటారు. ఖర్చులు మీ అంచనాలను దాటుతాయి. మీ సంతానంలో మార్పు కానరాగలదు. పారిశ్రామిక రంగాల్లోని వారికి ఒత్తిడి పెరుగుతుంది. పెద్దలను, ప్రముఖులను కలుసుకుంటారు. ఒక కార్యక్రమం మీకు అనుకూలంగా మారుతుంది. **వృశ్చికం** : వృత్తి వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. తొందరపడి సంభాషించటం వల్ల ఇబ్బందులకు గురికాక తప్పదు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. మీ కుటుంబీకుల మొండివైఖరి చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సంతానంతో సరదాగా కాలక్షేపం చేస్తారు. **ధనుస్సు** : సోదరీ, సోదరుల మధ్య అనుబంధాలు బలపడతాయి. సిమెంటు, ఐరన్, కలప, ఇటుక వ్యాపారులకు సదవకాశాలు లభించగలవు. స్టేషనరీ, ప్రిం టింగ్ రంగాల్లో వారికి చికాకు తప్పదు. నిరుద్యోగులకు ఒక వార్త ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. పెద్దల ఆరోగ్యంలో జాగ్రత్త వహించండి. స్త్రీలకు పని ఒత్తిడి వలన ఆరోగ్యంలో ఒత్తిడి, చికాకులు తప్పవు. **మకరం** : నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. కాళ్లు, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొంటారు. ఆర్థిక సంతృప్తి కానరాదు. ప్రేమికులకు విబేధాలు తలెత్తగలవు. ఆకస్మికంగా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. **కుంభం** : ఇతరుల కుటుంబ విషయాల్లో తలదూర్చకండి. ఆర్థిక విషయాల్లో సంతృప్తి కానరాదు. ఉపాధ్యాయులకు విశ్రాంతి లభిస్తుంది. మిత్రులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విద్యార్థులకు క్రీడా రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. **మీనం** : గొప్ప గొప్ప ఆలోచనలు, ఆశ యాలు స్ఫురిస్తాయి. కుటుంబీకుల ధోరణి మీకెంతో చికాకు కలిగిస్తుంది. వ్యాపార విషయాల్లో ఏకాగ్రత అవసరం. నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. సన్నిహితులలో మార్పు మీకెంతో ఆశ్చర్యం కలిగిస్తుంది.


## లైవ్‌లో భోరుమన్న క్రికెట్ దిగ్గజం



ఇంటర్నెట్‌డెస్క్: ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా దుమారం రేపుతున్న జాతి వివక్షపై స్పందించిన విండీస్ దిగ్గజ పేసర్ మైఖేల్ హోల్డింగ్ లైవ్‌లో కంటతడి పెట్టు కున్నాడు. సౌథాంప్టన్ వేదికగా బయోసెక్యూర్ విధానంలో ఇంగ్లాండ్-వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు సందర్భంగా మైఖేల్ బుధవారం స్కై స్పోర్ట్స్‌తో మాట్లాడాడు. ఈ సందర్భంగా జాతి వివక్షపై ప్రజలు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని విజ్ఞప్తి చేశాడు. ఇదే విషయంపై గురువారం ఆ న్యూస్ ఛానల్ వారు అతడిని ఇంటర్వ్యూ చేయగా విండీస్ దిగ్గజం బోరున విలపించాడు. 'నిజం చెప్పాలంటే అలా భావోద్వేగం చెందడానికి కారణం నా తల్లిదండ్రులను గుర్తుచేసుకోవడమే. ఇప్పుడు కూడా ఏడుపొస్తుంది. నా జీవితంలో మా తల్లిదండ్రులు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో నాకు తెలుసు. మా నాన్న నల్లగా ఉన్నాడని మా అమ్మవాళ్ల కుటుంబం ఆమెతో మాట్లాడలేదు. వాళ్లు ఎలాంటి అనుభవాలు చవిచూశారో నాకు తెలుసు. అదే ఇప్పుడు నాకు వెంటనే గుర్తొచ్చింది' అంటూ తన కళ్లను తుడుచుకున్నాడు మైఖేల్ హోల్డింగ్. తానేం చెప్పదల్చుకున్నానో ప్రజలు అర్థం చేసు కుంటారని, అలాగే తాను ఎక్కడి నుంచి వచ్చానో కూడా తెలుసుకుంటారని మాజీ క్రికెటర్ పేర్కొన్నాడు. ప్రస్తుతం తనకు 66 ఏళ్లు ఉన్నాయని, తన జీవితంలోనూ అలాంటి వివక్షకు గురయ్యానని చెప్పాడు. ఇతరుల నుంచి చాలా సార్లు అవమానాలు ఎదుర్కొన్నట్లు గుర్తు చేస ుకున్నాడు. ఇలాంటివి జరగ కూడదని, ప్రజలంతా ఒక్కటేననే విషయం అందరూ అర్థం చేసుకోవాలని విండీస్ మాజీ పేసర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా, కొద్ది రోజుల క్రితం అమెరికాలో జార్జ్ ఫ్లాయిడ్ అనే ఆఫ్రికన్ అమెరికన్‌పై ఓ పోలీస్ అధికారి ప్రవర్తించిన తీరు అతని మరణానికి కారణమైంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా జాతి వివక్షపై ఆందోళనలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే ఫ్లాయిడ్ మృతికి సంతాపంగా విండీస్ క్రికెటర్లు తమ జెర్సీలపై 'బ్లాక్ లైవ్స్ మ్యాటర్' అనే స్టిక్కర్లను అంటించుకొని ఆ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## సౌరాష్ట్రే సోమనాథంచ..





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రు నికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాప మిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించి నట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదే శాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువైవున్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడైన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. ఢిల్లీ పాలకుడైన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం.

యుగయుగాలుగా భక్తుల కోసం కొలువైవున్న సోమ నాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.

# నీటి సమస్యపై వినతిపత్రం



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ 3వ వార్డు లో గల అప్పికొండ వీధి కొండపై ఉన్న సుమారు 200 కుటుంబాలకు ఉన్న నీటి సమస్యపై బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, 3వ వార్డు బీజేపీ-జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత, స్థాని కులు కలిసి భీమిలి జోనల్ కార్యాలయం సూపరింటెండెంట్‌కి వినతి పత్రాన్ని అంద జేశారు.

ఈ విషయం పై ఏఈ వాటర్ వర్క్స్ ని కలిసి సమస్యను వారికి వివరించారు. దీనికి అయన స్పందిస్తూ కొండ మీద వాటర్ ట్యాంక్ నిర్మించే ఆలోచనలో ఉన్నామని, క్రిందన అంగన్ వాడిలో ఉన్న మోటర్ పైప్ లైన్ ను ఆ ట్యాంక్ కు అనుసంధానం చేసే ప్రక్రియ కోసం ఫైల్ ను సిద్ధం చేస్తామని చెప్పారు. ఫైల్ అనుమతి పొందిన వెంటనే పనులు మొదలు పెడతామని చెప్పారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి



దేవరాపల్లి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చోడవరం అటవీ శాఖ రేంజర్ రామ్ నరేష్ బిర్లంగి అన్నారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైవాడ కేజీబీవీ విద్యాలయం ఆవరణంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పచ్చతోరణం కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటే వారికి అవసరమైన మొక్కలు సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి అటవీ శాఖ అధికారి ఎం. రమేష్ కుమార్, స్థానిక ఎస్ ఐ పి.నరసింహమూర్తి, విద్యాలయం ప్రత్యేక అధికారి ఎం.విజయ, మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ సిపి నాయకులు చల్లా తాతయ్యలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్



ధర్నా చేస్తున్న దృశ్యం

గొలుగొండ : ప్రభుత్వం ఉచితంగా అందించే ఇళ్ల స్థలాలు తమకు ఇవ్వాలని అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు.

గొలుగొండ తహసీల్దార్ కార్యాలయానికి అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ భారీగా చేరుకుని ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు శ్రమిస్తున్న అంగన్ వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



అచ్యుతాపురం : అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు, అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో తహ శీల్దార్ కార్యలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిటి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పరిధిలోకి కరోనా చేర్చటం శుభపరిణామం

### వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు



అనకాపల్లి : కరోనా భయంతో అల్లాడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొండంత ధైర్యాన్ని అందిస్తున్నారని, ఆరోగ్య శ్రీ పరిధిలోకి కరోనా ట్రీట్‌మెంట్‌ను ప్రభుత్వం తీసుకు రావటం శుభపరిణామని వైఎస్సార్ సిపి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. కరోనా కేసులను ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా చేర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించటం పేదల పాలిట వరమన్నారు. కరోనాకు సంబంధించి 15 రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీ ప్యాకేజీలోకి ప్రభుత్వం పొందుపరచటం ద్వారా పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగా కృషి చేస్తుందో తేటతెల్లమవుతుందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా కేసుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నియంత్రణ చర్యలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. కాగా అనకాపల్లిలో కూడా ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ కరోనా వ్యాప్తి నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కరోనా కట్టడికి ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. స్వీయ నియంత్రణ, మాస్కలు ధరించడం, భౌతిక దూరాన్ని అమలు చేయడం ద్వారా కరోనాను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించాలని కోరారు.

# అంబేద్కర్ రాజగృహం పై దాడి హేయమైన చర్య

### - నిందితులను కఠినంగా శిక్షించాలి - దేవరాపల్లిలో దళితులు నిరసన



దేవరాపల్లి : దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజగృహం పై దాడి హేయమైన చర్య అని స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. దేవరాపల్లిలోని అంబేద్కర్ కాలనీలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద యూత్ సంఘ సభ్యులు నిరసన చేశారు. రాజగృహం పై దాడి చేసిన దోషులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా సంఘ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ అంబేద్కర్ స్మారక చిహ్నాంలో ఒకటైన రాజగృహం పై దాడి శోచనీయమన్నారు. దీనికి పాల్పడిన దుండగుల పై వెంటనే దేశ ద్రోహం కేసు నమోద్ చేయాలన్నారు.

భవిష్యత్తులో ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ సంఘ సభ్యులు కాటపల్లి నాగభూషణం, ఉల్లి చింతాలు, సన్ని బాబు, చంటి, ఈశ్వరరావు, దేముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్ బాధితురాలికి రూ.5వేలు సాయం



కేన్సర్ బాధితురాలికి సాయం చేస్తున్న ఈవోపిఆర్‌డి

గొలుగొండ : పాత కేడిపేట పల్లావురు గ్రామంలో కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకి తనవంతు సాయంగా గొలుగొండ మండల పంచాయతీ విస్తరణాధికారి లాలం సీతయ్య రూ.5వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అంద జేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ పలువురు స్పందించి ఇటువంటి వారికి సహాయం అందించాలని ఆయన కోరారు. గతంలో కూడా కేడీపేట ఎస్సై భీమరాజు ఈ కుటుంబాన్ని ఆదుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పంచాయతీ కార్యదర్శి రఘు, కేడిపేట పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి పాల్గొన్నారు.

# అగనంపూడి పిహెచ్‌సి కి ఇన్‌వెర్టర్ వితరణ



పరవాడ : స్థానిక అగనంపూడిలో గల గవర్నమెంట్ హాస్పిటల్‌కు 79వ వార్డు కార్పొ రేటర్ అభ్యర్థి అల్లూరి రామకృష్ణంరాజు ఆర్థిక సహాయం 20 వేల రూపాయలు వెచ్చించి ఇన్ వేటర్ బహుకరణకు శ్రీకారము చూట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి హజరై అయన చేతుల మీదగా డిసిహెచ్‌సి లక్ష్మణ్‌రావు కి అందజేశారు. అనంతరము అయన మాట్లడుతూ గోపిరాజు సేవలును కోనియాడారు. ఈ కార్యక్రమంలో 85 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్. నక్క రమణ బాబు, గొంతిన చైతన్య, మామిడి శ్రీనివాస్, సోమ నాయుడు ,పండూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం



పరవాడ : ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన సిఎండిఅఫ్ నిధులతో సుమారు 300000/- రూపాయిలుతో అగనంపూడి పరిసర ప్రాంతాలలో నీటి బోర్లకు కేటాయించారు. ఆ నిధులతో అగనంపూడిలో కెఎస్ ఎన్ రెడ్డి నగర్ , శనివాడ యస్ సి కాలనీ మరియు కొండయ్యవలస ధోబి ఖాన లో నీటి బోర్లు వేసారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హజరౌ అయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరము నాగిరెడ్డి మాట్లాడుతూ మన జగన్నన ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడుతూ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చుకుంటు పేద ప్రజలకు ఎల్లపుడూ అండగా ఉంటుంది అని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు పూర్ణ నంద శర్మ , మన 79వ వార్డ్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి గుర్రం శ్రీను, 85వ వార్డ్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, అల్లూరి రామకృష్ణ రాజు, జెర్రిపోతుల సోము నాయుడు, రమణ, మామిడి రాము,నక్కా రమణ బాబు, మామిడి శ్రీనివాస రావు , శ్రీమతి నెల్లి తులసి, విందుల ప్రసాద్, జనపరెడ్డి నర్సింగరావు, చంద్రమౌళి, కోసిరెడ్డి రమణా రావు, గెద్దాడ సత్యవతి, గెద్దాడ అప్పల రాజు , తమ్మిన హర్ష , ఇల్లపు పెంటరావు, నక్కా లక్ష్మణ రావు ,శ్రీ యద్దం విజయ్, రజక సంఘం జిల్లా సెక్రెటరీ తోకడ రాము, రజక సంఘం సభ్యుల రెడ్డి, నగర్ గ్రామ ప్రజలు మరియు 79వ వార్డ్ వైసిపి యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదగంగవరంలో కంటి వైద్యశిబిరం



దేవరాపల్లి : దేవరాపల్లి మండలానికి అనుకొని ఉన్న పెద గంగవరం గ్రామంలో శుక్రవారం సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక మండల అధ్యక్షుడు కెవి రమణ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన రాఘవేంద్ర కంటి ఆసుపత్రి డాక్టర్ మురళీ, హెల్త్ డిపార్టుమెంట్ రామరాజు వైద్య పరీక్షలు జరిపారు. యాభై మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం విశాఖపట్నం తరలించి, వీరికి వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో డ్రైనేజి పక్క రోడ్లు నిర్మించాలి



దేవరాపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చి, పక్క రోడ్లు నిర్మించాలని సిపిఐ మండల కార్యదర్శి వేమల కన్నబాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీఓ సుబ్బలక్ష్మి కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాల్లో డ్రైనేజి, రోడ్లు సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కరోనా పరిస్థితి కారణంగా ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ కన్వీనర్ గరికిన రాజు తదితరులు పాల్గొన్నారు.

### కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా

# 31, 32 వార్డులలో ఇంటింటికి సోడియం హైపో క్లోరైడ్ పిచికారీ



విశాఖపట్నం : కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా 31వ వార్డ్ సూర్యాబాగ్, 32 వ వార్డ్ కృష్ణా గార్డెన్ లో ఇంటి ఇంటికి, దుకాణ సముదాయాలకు, మలేరియా సిబ్బం ది తో సోడియం హైపో క్లోరైడ్ స్ప్రేయింగ్‌ని జివియంసి వారి సహకారంతో చేయిస్తున్న మాజీ కార్పొరేటర్, జివియంసి సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్, వాన పల్లి రవికుమార్, వార్డు సెక్రెటరీ సారిపల్లి మహేష్, మలేష్, విశేష్,చిన్ని అప్పారావు, విశాల్, వాసు, లోహిత్, మౌళి చంద్ర, కుషాల్, బాలాజీ, శ్రీనివాసు, జివియంసి మలేరియా హెల్త్ అసిస్టంట్ అప్పారావు, పబ్లిక్ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మ అవార్డులకు దరఖాస్తు గడువు ఆగస్టు 15

కాకినాడ : క్రీడలలో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడా కారులు, క్రీడా రంగానికి విశేష సేవలు అందజేసిన వ్యక్తులకు భారత ప్రభుత్వం 2021 సంవత్సరాని అందజేసే పద్మ అవార్డుల కొరకు వ్యక్తిగతంగా ధరఖాస్తు చేసుకోదలచిన అర్హులైన క్రీడాకారులు 2020 ఆగష్టు 15వ తేదీలోపున తమ ధరఖాస్తులను www.padmaawards.gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. ఎస్.రామ మోహన్ తెలిపారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిపాదించే క్రీడాకారులు తమ ధరఖాస్తును ఫార్మాట్లలో మెయిల్ అడ్రసు managers-saap@ap.gov.inఆగష్టు 15 వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు నిర్దేశించిన ధరఖాస్తు, ఇతర వివరాలను అభ్యర్థులు www.padmaawards.gov.in వెబ్ సైట్ నుండి పొందవచ్చనని తెలియ జేశారు. ఆగష్టు 15 తదుపరి ధరఖాస్తుల స్వీకరణ ఉండదని, జిల్లాలోని అర్హులైన క్రీడాకారులు సకాలంలో ధరఖాస్తు చేసుకోవాలని సిఈఓ రామమోహన్ కోరారు.

# ప్రాచీన భారతీయ వైద్యానికి ప్రాధాన్యం

### వీసీ ఆచార్య జగన్నాథరావు

నన్నయ విశ్వవిద్యాలయం : ప్రాచీన భారతీయ వైద్యానికి ప్రాధాన్యముందని, పరిశోధకులు వాటిపై దృష్టిసారించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు పేర్కొన్నారు. నన్నయ వర్సిటీ, ప్రభుత్వ ఆయుష్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో థెరపీటిక్ అప్లికేషన్స్ ఆఫ్ ఆయుర్వేద న్యాచురోపతి అండ్ హెూమియోపతి ఇన్ కొవిడ్-19' అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. బోటనీ అధ్యాపకురాలు పద్మావతి కన్వీనర్‌గా వ్యవహరించిన ఆన్‌లైన్ సదస్సులో వీసీ ముఖ్య ఉపన్యాసం చేశారు. సర్వ రోగాలను నయం చేయగల వైద్య సంపద ప్రాచీన భారతీయ వైద్యవిధానంలో ఉందన్నారు. ఎలాంటి చెడు ప్రభావాలు లేకుండా మంచి ఔషధాలు ఉన్నాయని చెప్పారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## పుదుచ్చేరిలో 72 కొత్త కేసులు : మంత్రి మల్లాడి



యానాం : కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. పుదుచ్చేరిలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఇరవై నాలుగు గంటలకు సంబంధించి హెల్త్ బులిటెన్ ను విడుదల చేశారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 970 మంది నీ పరీక్షించగా కొత్తగా 72 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. పుదుచ్చేరిలో 67, కరైకల్ లో 5 కేసులు నమోదయ్యాయని, మహమ్మారి బారిన పడి ఒకరు మృతి చెందడంతో మృతుల సంఖ్య 17 చేరిందన్నారు.18 మంది వైరస్ బారి నుండి కోలుకుని అయా ఆసుపత్రుల నుండి డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. కరోనా వైరస్ పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలి అన్నారు. అనవసరంగా బయట తిరగవద్దు అని, బయటకు వస్తే తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటిస్తూ కరోనా నియంత్రణకు సహకరించాలని కోరారు.వైరస్ నివారణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

# సంక్షేమ పథకాలు అమలులో నిర్లక్ష్యం వహిస్తే

## సహించేది లేదు - ఎమ్మెల్యే పర్వత



అన్నవరం/శంఖవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ తన స్వగ్రామంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో స్వయంగా ప్రజలు యొక్క కష్టాలను తెలుసుకొని ప్రతీ వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని మాట ఇచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ప్రతీ పేదవాడు బాద పడకూడదనే లక్ష్యంతో ప్రతీ పేదవాడికి ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, అలాగే ప్రతీ పేద వాడికి అందుబాటులో ఉండే విధంగా సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్దను రూపొందించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ తెలిపారు.

# చికిత్స పొందుతూ బాలుడు మృతి

**ఆపరేషన్ సమయంలో మత్తు ఇంజక్షన్ అధిక డోస్ వలనే బాలుడు అపస్మారక స్థితికి చేరి మృతి చెందాడని ఆరోపిస్తున్న బంధువులు**






కంచరపాలెం : ఇటివలే కొత్తవలస మంగళ పాలెం రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ నాలుగు ఏళ్ల బాలుడు చికిత్స పొందుతూ నగరంలో ఒక ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ మేరకు బాలుని కుటుంబ సభ్యులు సమాచారం మేరకు పెందుర్తి మండలం సుజాత నగరానికి గోపాల కృష్ణ నగర్ ప్రాంతానికి చెందిన మానపురం జగదీష్ ( 4), తండ్రి సత్య నారాయణ తాపీ మేస్త్రీగా జీవనం సాగిస్తూ ఉంటాడు .ఇతనికి ఇద్దరు కుమారులు ,అయితే తన భార్య పిల్లలతో తన స్కూటీపై ఈ నెల 2 వ తేదీన తన సొంతూరైన విజయనగరం జిల్లా బాడంగి మండలం భీమవరం గ్రామానికి బయల్దేరాడు .ఆ రోజంతా తన ఊర్లో ఉండి మరుసటి రోజు 3 వ తేది ఉదయం తన కుటుంబ సభ్యులతో తిరిగి తన నివాస గృహానికి బయలుదేరాడు .ఇదిలా ఉండగా కొత్తవలస జంక్షన్ మంగళపాలెం దాటి వైజాగ్ రోడ్ రోడ్డు రైల్వే స్టేషన్ దగ్గర ఓ ద్విచక్ర వాహనం సత్యనారయణ వాహనానికి ఢీకొనడంతో అతడి కుమారుడు జగదీష్ కుడి కాలికి గాయాలు కావటంతో కొత్తవలస సమీపంలో హాస్పిటల్లో ప్రథమ చికిత్స చేయించి అనంతరం విశాఖ మర్రిపాలెం సురక్షా ఆస్పత్రిలో చేర్పించామన్నారు .అయితే బాలుడి కుడికాలికి ఫ్యాక్చర్ అయిందని ఆపరేషన్ చెయ్యాల్సి ఉందని ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఆపరేషన్ చేయించుకోవాలని సురక్ష హాస్పిటల్ వైద్యులు బాలుడి తండ్రి సత్యనారాయణకు సూచించారు. అయితే వారి ఆరోగ్య శ్రీ కార్డులో బాలుడి పేరు నమోదు కాకపోవటంతో ఆరోగ్యశ్రీ కార్డు తన కుమారుని పేరు నమోదు చేసుకొని వస్తామని వెనుతిరిగారు. ఇదిలా వుండగా 8 వ తేదీన ఆసుపత్రి నుంచి ఫోన్ వచ్చిందని ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా మరలా మీ అబ్బాయికి ఆపరేషన్ చేస్తామని ఫోన్ చేసి వైద్యబృందం చెప్పారని ఈ తరుణములో మరల 9 వ తేదీన జగదీశ్ ను అపరేషన్ నిమిత్తం సురక్షా ఆసుపత్రికి తీసుకుని వచ్చారు. అదే రోజు ఉదయం 11 గంటలకు ఆపరేషన్ నిమిత్తం ఆపరేషన్ థియేటర్లోకి నా కుమారుణ్ని పంపించడం జరిగిందని అయితే సాయంత్రం 4 గంటలు గడుస్తున్న వైద్యులు తన కుమారిని క్షేమ సమాచారం ఆపరేషన్ యొక్క స్థితిగతులు చెప్పడం లేదని తెలిపారు .ఈక్రమంలో హుటాహుటిన మాకు ఏ విధమైన సమాచారం ఇవ్వకుండా వాళ్ల సొంత వాహనం ద్వారా నగరంలో ఆర్కే ఓమిని హాస్పిటళ్లకు నా బిడ్డను మా ప్రమేయం లేకుండా తరలించారని ఆవేదన వెళ్లబుచ్చారు.. అయితే సురక్ష ఆసుపత్రుల్లో వైద్యులు అపరేషన్ కు ముందు అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ ఇవ్వటం వలనే తన కుమారుడు అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడని బాలుడు తండ్రి సత్యనారయణ ఆరోపిస్తున్నారు. కేవలం సురక్ష ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లనే నా కుమారుడు చనిపోయాడని తక్షణమే మాకు న్యాయం చేయాలని మృతుని బంధువులు ఆస్పత్రి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈవిషయమై ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లకు బాలుడి తండ్రి సత్యనారయణ పిర్యాదు చేసారు. పిర్యాదు స్వీకరించిన ఎయిర్ పోర్ట్ పోలీసు లు సురక్ష అస్పత్రికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం బాలుడు మృతి చెందిన ఆస్పత్రి త్రీ టౌన్ పోలిస్ స్టేషన్ ప్రాంతానికి చెందుతుందని కేసును త్రీ టౌన్ పోలిస్ స్టేషన్ కు బదిలీ చేశారు.

**మృతుని బంధువుల నుండి మాకు రక్షణ కల్పించండి ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులకు ఫిర్యాదు చేసినసురక్ష హాస్పిటల్ యాజమాన్యం**

విశాఖ నగరంలో ఓమ్ని ఆర్కే హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన జగదీష్ ( 4 ) కుటుంబ సభ్యుల నుండి మాకు రక్షణ కల్పించాలని కోరుతూ సురక్ష హాస్పిటల్ యాజమాన్యం శుక్రవారం ఉదయం ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు .జగదీష్ మరణం కేవలం అధిక డోస్ ఇవ్వడం వల్ల కాదని సర్జరీ కోసం అవసరమైన ఏర్పాట్లు చేసి ఆ ప్రయత్నంలో ఉండగా బాలుడికి "బయోలాజికల్ " - ఎసెన్స్ మరియు ఐడియో సిన్ క్రెటిక్ రియాక్షన్స్ వలన బాలుడి శరీరం చికిత్సకు సహకరించకపోవడం వలన తప్పని పరిస్థితుల్లో అత్యాధునిక వైద్యం కోసం విశాఖ నగరంలో ఓమ్ని ఆస్పత్రికి తల్లిదండ్రుల అనుమతితోనే తరలించామన్నారు . అయితే జగదీష్ మృతికి తమ ఆస్పత్రి యాజమాన్యమే కారణమంటూ వారు బంధువులు మా తప్పిదంగా భావించి హాస్పిటల్ ఎదుట అందోళన చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# 200 రోజులుకు ఉపాధి హామీ పనులు పొడిగించండి

## - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ - పని ప్రాంతాలలో కూలీలతో నిరసనలు



దేవరాపల్లి : కరోనా విపత్తు పరిస్థితిలో రెండు వందలు రోజులుకు ఉపాధి హామీ పనులు పొడిగించాలని డిమాండ్ చేస్తు ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఆ సంఘం అద్వర్యంలో ఉపాధి హామీ కూలీలు మండలంలోని ముసిడిపల్లి, గర్సింగి, రైవాడ దేవరాపల్లి , వెంకటరాజుపురం గ్రామాల్లో పని ప్రదేశాల్లో పెద్ద ఎత్తున శుక్రవారం ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రాజు మాట్లాడుతూ ఇప్పటికే అత్యదిక మందికి వందరోజులు పనులు పూర్తి అవుతున్నాయని దింతో చాలా గ్రామాల్లో పనులు నిలుపుదల చేస్తున్నారని కరోనా కారణంగా పక్కా గ్రామాలకు గాని, ఇతర ప్రాంతాలకు పనులు కోసం వలసలు వెళ్ళడానికి కూలీలకు వీలు లేకపోవడం వలన ఉన్న ఊరులోనే పని కల్పించే విదంగా ప్రభుత్వం రెండు వందలు రోజులు పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం లాక్ డౌన్ కారణంగా కూలిలు వలసలు నుండి వచ్చి పనులు లేక జాబ్ కార్డులో ఎంతమంది ఉంటే అంత మంది పనులకు వెళ్ళటం వలన వందరోజులు పనులు పూర్తి అయ్యాయని దీని వలన కొంతమందికి అధికారులు పనులు నిలిపి వేయడం జరిగిందని దింతో కూలీల్లో అందోళన మొదలు అయ్యిందని అన్నారు. పనులు నిలిపివెస్తె, వలసలు వెళ్ళలేక గ్రామాల్లో పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రెండు వందలు రోజులుకు పనులు పొడించాలని కోరారు. ప్రభుత్వం కష్టకాలంలో ఉన్న కూలీలు నుఆదుకోవాలని లెదంటే కూలీలు కు ఆకలిచావులు తప్పవని అన్నారు కరోనా మహమ్మారి మరింతగా విజ్రుంబిస్తుందని ఇటువంటి సమయంలో కూలీలు బైట పనులకు వెళ్ళటం కష్టమని వెంటనే పనులు పొడిగింపుకు అదికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పా ల్గోన్నారు.

# చోడవరంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో అఖిలభారత కోర్కెల దినోత్సవం

**- ఐసిడిఎస్ బలోపేతం చేసి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

చోడవరం : చోడవరం పట్టణంలోని అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో జూలై 10 అఖిలభారత కోర్కెల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు (సి ఐ టి యు) యూనియన్ మండల అధ్యక్షురాలు పి సూర్యకాంతం ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల తో కలిసి తమ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం, మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలు చిన్నారులకు విధులు నిర్వహిస్తూనే, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అలాగే ప్రభుత్వానికి సంబంధించిన అనేక బాధ్యతలను ఏళ్ల తరబడి నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం చాలా చోట్ల కోవిడ్ - 19 బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తమ సేవలను గుర్తించి అంగన్వాడీలకు కనీస వేతనం 30 వేలు, హెల్పర్స్ కు 21 వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్, బిఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యాలు కల్పించాలని కోవిడ్ విధులు నిర్వహిస్తున్న కార్మికులకు 25 వేలు జీతం ఇవ్వాలని, అలాగే తగిన భద్రత కల్పించాలని, ఐ సి డి ఎస్ లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అర్హులైన అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్ వైజర్ గా ప్రమోషన్లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం, వెంకన్నపాలెం, గవర వరం సెక్టార్ లకు చెందిన అంగన్వాడి కార్యకర్తలు అమ్మాజీ, వరలక్ష్మి, లక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



**చోడవరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు**

# సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల నిరసనలు



కంచరపాలెం : దశాబ్దాల కాలంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని & హెల్పర్స్ యూనియన్(సిఐటియు)అర్బన్ -1 అధ్యక్షురాలు బి.తులసి నేతృత్వంలో కంచరపాలెం , అక్కయపాలెం తదితర ప్రాంతల్లో గ్రామ సచివాలయాల ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు శుక్రవారం ఉదయం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ -1 అంగన్వాడీస్ అద్యక్షురాలు బి.తులసి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ ఐడ్జెట్ కేటాయింపులు రెట్టింపుచేయాలని, లబ్ధిదారులకు అందిస్తున్న ఆహారం, నాణ్యత పెంచాలని అంగన్‌వాడీలకు కనీసవేతనం 30000, హెల్పర్సుకు రూ.21000/- ఇవ్వాలన్నారు .

4.45, 46 ఐఎల్ సి సిఫార్సులు ప్రకారం పెన్షన్, పి.ఎఫ్, ఇఎస్ఇ సౌకర్యాలు కల్పించాలని కోరారు . అదేవిదంగా కోవిడ్-కరోనా కాలంలో ప్రజలకు సేవలు చేస్తున్న కార్మికులందరికి భద్రత పరికరాలు ఇవ్వాలని కరోనా బారిన పడిన వారికి 10లక్షలు నష్టపరిహారం, మరణిస్తే 50లక్షలు భీమాసౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేసారు . అంగన్ వాడీల ప్రీస్కూలును బలోపేతం చేయాలి. పర్మిషన్ లేని కాన్మెంట్ల గుర్తింపు రద్దుచేయాలని . అలాగే పనిగంటలు 8 నుండి 12 గంటలకు పెంచకూడదని ,కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు .ఐ.సి.డి.ఎస్ ను ప్రైవేటీకరించరాదని జి.ఓ నెంబరు-7 ప్రకారం అంగన్ వాడీలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఈబి దాడులు

## - స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు



విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో పూసపాటిరేగ, డెంకాడ, ఎస్.కోట, బబ్బిలి, జామి పోలీసు స్టేషన్ల పరిధిలలో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 05 ట్రాక్టర్లు, 03 ఎద్దుల బండ్లు, 2000 నాటుసారా పాకెట్లు, అక్రమంగా తరలిస్తున్న 2000 కిలోల పిడిఎస్ బియ్యం పట్టుకొన్నట్లుగా, ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావుశుక్రవారం తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీశ్రీమతి బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, స్పైపరు టీం సిబ్బంది, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. పూసపాటిరేగ పి.ఎస్ పరిధిలో, రెల్లివలస వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్పైపరు టీం సిబ్బంది స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదులోనికి తీసుకొని తదుపరి చర్యలు నిమిత్తం పూసపాటిరేగ పోలీసు స్టేషనుకు అప్పగించినారు. పూసపాటిరేగ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు. డెంకాడ పి.ఎస్ పరిధిలో, నగరపుపేట వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ట్రాక్టర్లును స్పైపరు టీం సిబ్బంది స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదులోనికి తీసుకొని తదుపరి చర్యలు నిమిత్తం డెంకాడ పోలీసు స్టేషనుకు అప్పగించినారు. డెంకాడ పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.పూసపాటిరేగ పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. జామి పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ట్రాక్టరును స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.



ఎస్.కోట పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 ఎద్దుల బండ్లను స్వాధీనం చేసుకొని, ముగ్గురువ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. బొబ్బిలి పి.ఎస్ పరిధిలో పాతబబ్బిలి గ్రామ పరిధిలో 2000 నాటుసారా పాకెట్లు, 02 మోటారు సైకిల్లు స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినారు.ఎస్.కోట పి.ఎస్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 2000 కిలోల పిడిఎస్ బియ్యం, ఒక బలెరొ వాహనం స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది మరియు స్థానిక పోలీసులు, స్పైపరు టీం సిబ్బంది పాల్గన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

# కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ఆందోళన



కాకినాడ : ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాకినాడ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 'జూలై 10 అంగన్వాడీ దేశవ్యాప్త డిమాండ్స్ డే'' సందర్భంగా ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎం.రమణమ్మ, కె.కృష్ణ కుమారిలు మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్.ను బలోపేతం చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే తదితర డిమాండ్లతో ప్రతి ఏటా జూలై 10న డిమాండ్స్‌డే నిర్వహిస్తున్నామన్నారు. పెరిగిన ధరలతో ప్రస్తుత జీతాలు ఏమాత్రం సరిపోవడం లేదని వర్కర్‌కి రూ.30వేలు, హెల్పర్‌కి రూ.21 వేలు జీతంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పట్టణాల్లో పేదలు నివసించే ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీలో తల్లి బిడ్డల సంరక్షణలో ఐ.సి.డి.ఎస్. కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అయితే ఐ.సి.డి.ఎస్. బలోపేతానికి తగిన విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. గత 10 నెలలుగా కాకినాడలో అంగన్వాడీ సెంటర్ల అద్దె బకాయిలు ఉన్నాయన్నారు. ఎం.కె.జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కు ప్రమోషన్‌లు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. జి.ఓ.నెంబర్.7 ప్రకారం అర్హులైన అంగన్వాడీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, ప్రభుత్వ ఉద్యోగం పేరుతో సంక్షేమ పథకాలకు దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. నిజంగా ప్రభుత్వ ఉద్యోగులమైతే తగిన జీతాలు, సౌకర్యాలు కల్పిస్తే సంక్షేమ పథకాలు అమలు చేయకపోయినా అభ్యంతరం లేదన్నారు. కరోనా నేపథ్యంలో సేవలు అంది స్తున్న అంగన్వాడీలకు రక్షణ పరికరాలు, సౌకర్యాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు నాగలక్ష్మి, పర్వీన్, నీరజ, రషీదా భాను, అనంత, విజయ, నాగమణి, నాగూర్, జ్యోతి,సత్య కుమారి, లక్ష్మి,ఈశ్వరి లతో పాటు సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, పి.ఎన్.ఎం. జిల్లా అధ్యక్షుడు జె.ఎస్.కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఐ.సి.డి.ఎస్. పి.డి.కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు.

# రాజ్ గృహపై దాడికి నిరసనగా ధర్నా




కాకినాడ : మహారాష్ట్రలోని అంబేద్కర్ నివాసం రాజ్ గృహపై దుండగులు దాడిని నిరసిస్తూ దళిత ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీఎస్టీ ఫోరమ్ నాయకులు, కులవిక్ష పోరాట సమితి, బిఏఎంసిఈఎఫ్, దళిత సత్తా, తదితర సంఘాల నాయకులు దాడిని కండిస్తూ మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ రాజగృహపై దాడి భారత ప్రజాస్వామ్యంపై దాడి అని, భారత రాజ్యాంగం పై దాడి అని విమర్శించారు. రాజ్ గృహకు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు.ఎస్సీ ఫోరమ్ నూకరాజు మాట్లాడుతూ మతోన్మాదులు దాడులు పెరిగి పోతున్నాయి అని అన్నారు. లైబ్రరీ విజ్ఞానం పై దాడి అని అన్నారు. కార్యక్రమంలో కింగ్ కుమార్ బాబు, బచ్చల కామేశ్వరరావు, మౌర్య, కెవిపిఎస్ సత్యానందం, ఎం.డేవిడ్, తాడి ప్రసాద్, ఆర్‌పిఐ సుధీర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందచేశారు.

# జీజీహెచ్ పారిశుద్ధ్య కార్మికులను ఏపీసిఓఎస్‌లో చేర్చాలి



కాకినాడ : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కూడా ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఆఫ్ అవుట్ సోర్సింగ్(ఏపీసిఓఎస్)లో చేర్చాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం జీజీహెచ్. సూప రింటెండెంట్ డా.ఎం. రాఘ వేంద్రరావుకు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయ కులు సిఐటి యు ఆధ్వ ర్యంలో వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు ఉదయం మస్టర్ సమయంలో కొంతసేపు యూని యన్ అధ్యక్షుడు సిహెచ్. విజయ్‌కుమార్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లా డుతూ కాంట్రాక్ట్ ,అవుట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని సిఐటియు కోరుతుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మధ్యవర్తులను, దళారులను, అరికట్టడానికి, కార్మికులకు, ఉద్యోగులకు నేరుగా జీతాలు అందించడానికి అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారన్నారు.కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు ఏనాడు కూడా 10వ తేదీ లోపు జీతాల చెల్లింపు జరగలేదన్నారు. పి.ఎఫ్.,ఈ. ఎస్.ఐ.లలో కూడా అనేక సమస్యలు ఉంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో జీజీహెచ్ కార్మికులను కూడా చేర్చాలని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగానే సూపరింటెండెంట్ కు వినతి పత్రం ఇవ్వగా ప్రభుత్వానికి నివేదిస్తామని డాక్టర్ రాఘవేంద్ర రావు హామీ ఇచ్చారు. తదుపరి సిటీ ఎమ్మెల్యే, మంత్రులను,జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. శేషు, ఆర్.రమేష్, కృష్ణవేణి, ఎస్.వాసు, శ్రీకాంత్, వివిఎన్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ మురళీధర్‌రెడ్డి



కాకినాడ : కోవిడ్ -19 దృష్ట్యా జిల్లాలో వికాస ద్వారా చేపట్టే ఉద్యోగ కల్పనలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధ్యక్షతన వికాస చైల్డ్ లేబర్ రిహాబిలిటేషన్ సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికాస పేరుకు ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అనే పదాన్ని జోడిస్తూ కమిటీ నిర్ణయాన్ని ఆమోదిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వికాస ద్వారా డి.డి.యు. జి.కె.వై ద్వారా త్వరలో శిక్షణలు ప్రారంభ మవుతాయని ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కోవిడ్ కారణంగా వికాస ద్వారా చేపట్టే ఉద్యోగ కల్పనకు తగు ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటూ నిరుద్యోగులకు ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వికాసలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ పొరుగుసేవల కార్పొరేషన్ కు బదిలి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ (డబ్ల్యు) జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, డి సి ఓ పాండురంగారావు, డిఆర్డిఎ పిడి వై.హరిహర నాథ్, పరిశ్రమల శాఖ జి ఎం బి. శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శాంతి, కాకినాడ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి. శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి, వికాస పిడి కె.లచ్చా రావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయతీర్థ ఆరాధన



కాకినాడ : ఉత్తరాధిమఠ యతీశ్వరుల పరంపరలోని శ్రీ జయతీర్థ స్వామీజి ఆరాధన మహోత్సవాన్ని శుక్రవారం కాకినాడ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి, కార్యదర్శి కోపెల్ల శేషగిరిరావుల స్వీయ పర్యవేక్షణలో స్థానిక చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న అతి పురాతన జయతీర్థ మృత్తికా బృందావనానికి మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ చే పంచామృతాభిషేకము, పుష్పాలంకరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాచూరి స్వామి మాట్లాడుతూ ఉత్తరాధిమఠ యతి వరేణ్యుల పరంపరలో ప్రముఖంగా ప్రస్తావించ దగ్గ మహానుభావులైన జయతీర్థులవారి ఆరాధన ఉత్సవం జరుపు కోవడం మాధ్వులుగా ఎంతో పవిత్రమైన విషయమని చెప్పారు. మాధ్వ పురోహితులు యాతగిరి మధ్వేష్ మాట్లాడుతూ టికా చార్యులుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ జయతీర్థులవారి మహిమ తెలుసుకోవడానికి స్వామీజీల ప్రసంగాల ద్వారానే మనకు అవగాహన అవుతుందే తప్ప ఆయన గ్రంధాలను పఠించడానికి మన శక్తి సామర్థ్యాలు సరిపోవన్నారు. పండితుడిగా కీర్తించ బడాలంటే టీకాచార్యులవారు రాసి సుధాగ్రంధాన్ని ఆమూలగ్రం అధ్యయనంద్వారా పూర్తిచేసివారికే ప్రత్యేక బిరుదు క్రింద సుధా పండితులుగా మనం ప్రస్తావించే అంశాన్ని గుర్తు చేశారు. ఉత్తరాధి మఠాధీశులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజి అనుగ్రహంతో నేడు దేశవ్యాప్తంగా సుధాపండితులుద్వారా మధ్వాచార్యులు మరియు టీకాచార్యులయొక్క గ్రంధాలపై విశేష ప్రవచన కార్యక్రమాలు లాక్‌డౌన్ పుణ్యమాఅని వినగలుగు తున్నామని కరోనా వంటి దౌర్భాగ్య పరిస్థితినికూడా స్వామీజి అనుగ్రహంతో సౌభాగ్యంగా మార్చుకొని ఈ విపత్కర సమ యంలోను భగవంతుని అనేక విషయాలను స్వామీజి మరియు పండితుల జూమ్ ప్రసారంద్వారా వినగలుగుతున్నామని అన్నారు. మాధ్వ యతివరేణ్యుల మృత్తికా బృందావనాలకు ఆరాధనోత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని భగవంతుడు వారికి మరియు మాధ్వగృహస్తులందరికి ఆయురారోగ్యాలు కలుగచేయాలని మధ్వేష్ ప్రార్థించాడు.

# రాష్ట్ర రెడ్డి జెఏసి అజయ్‌రెడ్డి



కాకినాడ : ప్రపంచ రెడ్డి సంఘాల సమాఖ్య ఆంధ్ర రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవా ధ్యక్షులుగా బోయి అజయ్ రెడ్డిని నియమిస్తూ సమాఖ్య అంతర్జాతీయ అధ్యక్షులు నవల్గా సత్యన్నారాయణ రెడ్డి జాతీయ అధ్యక్షులు మారం బాల బ్రహ్మారెడ్డిలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అజయ్ రెడ్డి మాట్లా డుతూ తమ కులంలోను ఆర్థికంగా వెనుకబడిన వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉందని వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జాతీయ అతార్జతీయ కమిటీలతో కలిసి పరిష్కరిం చేందుకు కృషిచేస్తానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్, 10 శాతం ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్, పేద రెడ్లె అభ్యున్నతికి కృషిచేస్తానని చెప్పారు. విద్యా వైద్య పరంగా కూడా కమ్యునిటీ సభ్యులకు లబ్ది చేకూరే విధంగా త్వరలో కమిటీ సభ్యులతోకలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సమస్యల పరిష్కారానికి దృష్టిసారించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తామన్నారు. స్థానికకంగా ఉన్న రెడ్డి కమ్యునిటీ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి సమస్యలు మరియు ఇతర అంశాలను క్రోడీకరించి ప్రత్యేక నివేదికను తమ ఉన్నత కమిటీకి అందజేస్తానని తెలిపారు. ఇప్పటికే సామాజిక పరంగా జరగాల్సిన లబ్ధి కార్యక్రమాలను కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలించాల్సిందిగా ముఖ్య మంత్రిని కోరదల్చామని తెలిపారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్‌కు రానున్న సంవత్సరంలో అధ్యక్షునిగా ఎన్నికఅవ్వడం మరియు రాష్ట్ర జె.ఎ.సి గౌరవాధ్యక్షులుగా నాపై ఉంచిన ఈ బాధ్యతను పరి పూర్ణంగా నిర్వహించి జాతీయ అంతర్జాతీయ కమిటీ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులు దారపు రామకృష్ణారెడ్డి కి కూడా అజయ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సామాజి కంగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికి ఆర్థిక విద్య, వైద్యపరంగా అనుకున్న స్థాయిలో తమ కమ్యునిటీ అభివృద్ధి చెందలేదని ఆయన ప్రస్తావించారు. పదవీ ఎంపిక పట్ల ధన్యవాదాలు తెలుపుకున్న ప్రతీ ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిద్దామని ఆయన అన్నారు.

# ప్రభుత్వ డ్రైవర్ సంక్షేమ సంఘం ఏర్పాటు

కాకినాడ : జిల్లా ప్రభుత్వ రవాణా డ్రైవర్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు తెలిపారు. కాకినాడ ఆర్టీసీ డిపోలో జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా సంసాని శ్రీనివాసరావు, అధ్యక్షులుగా కె.వెంకటేశ్వరరావు,అసోసియేట్ అధ్యక్షుడు అచ్యుతా రామయ్య, కార్యదర్శి డి.వి.రమణ,బి.ఈ ఎస్. వాసు కోశాధికారి, ముఖ్య సలహాదారుగా పెద్దిరెడ్డి సత్యనారాయణ నియమించడం జరిగిందన్నారు. అసోసియేషన్ ఏర్పాటును డిపో మేనేజర్ కు తెలియపరచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అనుసరించి ఆర్టీసీ డ్రైవర్లను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్కు అనుబంధంగా సంక్షేమ సంఘం పనిచేస్తుందని తెలిపారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వ హించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణ ములు నిర్వహించారు.11గంటలకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను దేవులపల్లి ప్రసాద్, చెళ్ళపిళ్ళ ప్రసాద్ శర్మ, కూచిబొట్ల ప్రసాద్, ముత వెంకట్రావు మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఈరంకి జగన్నాధరావు, ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్లు అనకాపల్లి ప్రసాద్, కోటమర్తి సతీష్ ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం తీర్థ ప్రసాదములు అందజేశారు.

# ప్రభుత్వ అనుమతుల మేరకు ఇసుక తరలింపులకు సహకరించాలి

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్.,



విజయనగరం : విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ఐపిఎస్ పార్వతీపురం సబ్ డివిజను పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ - ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఉత్తర్వులు మేరకు వ్యక్తిగత అవసరాలకు అనుమతులు పొందిన వారికి ఇసుకను ఉచితంగా అందించేందుకు ఇసుక తరలింపులకు అనుతించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తీవ్రమైన నేరాల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, నిందితులకు శిక్షపడేందుకు ప్రత్యక్ష సాక్షులను విచారణ చేయాలని, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, కేసుల్లో సాక్ష్యాలుగా ఉపయోగపడే వస్తువులను సేకరించి, పరీక్షల నిమిత్తం ఆర్‌ఎఫ్‌ఎల్‌కు పంపి, నివేదికలను త్వరితగతిన పొంది, అభియోగ పత్రాలను కోర్టుల్లో నిర్ధిష్ట సమయాల్లోగా దాఖలుచేయాలన్నారు. క్రిమినల్ కేసుల్లో నిందితులను అరెస్టు చేయునపుడు హైకోర్టు ఉత్తర్వులు మేరకు కోవిడ్ పరీక్షలు నిర్వహిం చాలన్నారు. దర్యాప్తు దశలో ఉన్న కేసుల్లో దర్యాప్తును పూర్తి చేసేందుకు అనుభజ్ఞులైన సిబ్బందితో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్ 19 కేసులు 10 కంటే ఎక్కువగా నమోదైన ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి, ఆయా ప్రాంతాలలో కంటైన్మెంట్ నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. కంటైన్మెంట్ ప్రాంతాల్లో ఎటువంటిరాక, పోకలు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసు సిబ్బంది, అధికారులు కూడా తప్పనిసరిగా మాస్క్‌లు ధరించడం, వ్యక్తుల మధ్య భౌతిక దూరం పాటించాలని, చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, విధులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకున్న తరువాత, కుటుంబ సభ్యులను కలవకుండా, నేరుగా స్నానం గదికి వెళ్ళి, బట్టలను తడిపి, తలకు స్నానం చేసిన తరువాతనే కుటుంబ సభ్యులను కలవాలన్నారు. జిల్లాలోపని చేస్తున్న పోలీసు సిబ్బందికి కరోనా వ్యాధికి గురికాకుండా అన్ని జాగ్రత్తలను వారి సంక్షేమానికి తీసుకోవాల్సిందిగా అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కరోనా వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి పోలీసు స్టేషనులో సిబ్బందికి అవగాహన కల్పించాలని, హాట్ వాటర్ డిస్పెన్సర్లును ఏర్పాటు చేయాలన్నారు. బెటాడిన్ ద్రావణాన్ని, నీటితో సమపాళ్ళలో కలిపి ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తగిన మోతాదులో నోటిలో వేసుకొని, పుక్కిళ్ళించాలన్నారు. విధుల నుండి ఇంటికి వెళ్ళిన తరువాత ఆవిరి పట్టాలని, వేడి నీరును మాత్రమే త్రాగాల్సిందిగాసిబ్బందికి రోల్‌కాల్స్ నిర్వహించి, సూచించాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషనుల్లోను ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు స్టేషను బయట టెంటులు, చేతులను శుభ్రం చేసుకొనేందుకు సబ్బు, శానిటైజర్లును ఏర్పాటు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు బయట భోజనాలు చేయవద్దని, తినే వస్తువులను షేర్‌చేసుకోవద్దన్నారు. అపార్టుమెంట్లు, గ్రూపుహౌస్ వాసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేయాలని, కరపత్రాలను పంచిపెట్లాన్నారు. పెండింగులో ఉన్న అన్ని డిపిఓ రిఫరెన్సులను, స్పందన పిటీషన్లును త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్ధిష్ట కాలంలోనే రిపోర్టులను పంపాలన్నారు. అనంతరం, గత మాసంలో నమోదైన కేసులను,దర్యాప్తులో ఉన్న కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తును పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు దర్యాప్తు పూర్తిచేసేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి దిశానిర్ధేశం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు, పార్వతీపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, న్యాయ సలహాదారులు వై. పరశురాం, డిపిఓ ఎఓ వెంకట రమణ, ఎస్పీ సిఐ జి. రాంబాబు, డిసిఆర్‌బి సిఐ బి. వెంకటరావు, సాలూరు సిఐ సింహాద్రినాయుడు, ఎల్విన్‌పేట సిఐ డి.వి.జె.రమేష్, పార్వతీపురం సబ్ డివిజనులో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న టి.మల్లేష్

కొయ్యూరు : జి.మాడుగుల మండలం జన్నేరు గ్రామంలో ఆది వాసీ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధం ఉన్న అందరిని అరెస్టు చేయాలని కోరారు.

నిందితు లపై దిశ, నిర్భయ, అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించా లన్నారు. ఆదివాసీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విశాఖను హరిత విశాఖగా మారుస్తా

## రూ.4.47 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## స్థానిక సమస్యలపై ముందడుగు

## త్వరలో అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు

## పథకాలు ప్రజలకు అందేలా ఏర్పాట్లు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 6 వ వార్డ్ లో శుక్రవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటన చేసారు.సుమారు 4 .47 కోట్లతో పలు చోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి.. తెలుసుకున్న మంత్రి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బి 2 కాలనిలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా జగన్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఇది పేదల ప్రభుత్వమని, ప్రభుత్వం ప్రవేశ పెట్టె ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా వాలంటీర్ల కృషి చేయాలనీ తెలిపారు. అలాగే 10 రోజుల ఒకసారి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు జోనల్ కమిషనర్ తో కలిసి కాలోనిలలో పర్యటించాలని ఆదేశించారు. అంతే కాకుండా ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 20 రకాల పథకాలను పేదలకు అందిస్తున్నామన్నారు. అలాగే ముఖ్యమంత్రి పాదయాత్రలో చెప్పిన విధంగా దశల వారీగా మధ్య పాన నిషేధం అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ ప్రాంతం లోనే రాజధాని వస్తుందని,విశాఖ ను హరిత విశాఖ గా మారుస్తామని అన్నారు. అంతేకాకుండా మధురవాడ పరిసర ప్రాంతాల్లో సుమారు 100 పార్కులను గుర్తించామని,వాటిని వెంటనే అభివృద్ధి చెయ్యాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ బి.రాము, టిపిఓ లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, 6వ వార్డ్ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, మాజీ కార్పొరేటర్ హనుమంతరావు, చంద్రరావు, కృష్ణ మూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, మారుతీ ప్రసాద్, శివ, యల్లజి, సంజీవ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇ-కర్షక్ పంట నమోదుకు సంబంధించి

# వ్యవసాయ ప్రణాళికను తయారు చేసుకోవాలి

### జాయింట్ కలెక్టర్ వేణుగోపాల రెడ్డి



విశాఖపట్నం : అన్ని గ్రామాల లోనూ ఇ-కర్షక్ పంట నమోదు కు సంబంధించి వ్యవసాయ ప్రణాళికను తయారు చేసుకోవాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనా లో జిల్లా స్థాయి రెవిన్యూ మరియు వ్యవసాయ, అనుబంధ శాఖ లైన ఉద్యాన ,మత్స్య, పట్టు పరిశ్రమల అధికారులకు జరిగిన ఇ -కర్షక్ వర్క్ షాప్ కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇ-పంట నమోదు కు ప్రత్యేక వ్యవసాయ ప్రణాళికను తయారీ కి అవసరమైన ఉత్పాదకాలను సమకూర్చుకొనుటకు, బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరుకు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కు, పెట్టుబ డులకు, రాయితీ పంటల బీమా కు ఈ నమోదు ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. గ్రామస్థాయిలో వీ అర్ వో,విలేజ్ సర్వేయర్, వ్యవసాయ అనుబంధ శాఖల సహాయకులు, సర్వే నంబర్ వారిగా ప్రతి క్షేత్రాన్ని సందర్శించి భూమి వివరాలు సిసి ఆర్ సి హెూల్డర్ , నీటి పారుదల,పంట పండించే వివరాలు తదితరాలను జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఖరీఫ్ సీజన్లో పండించే పంటలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షకులుగా ఉంటూ ఉమ్మడి అజమాయిషీ సరైన రీతిలో జరిగే విధంగా పర్యవేక్షించాలన్నారు.

అనంతరం ఎన్ ఐ సీ డి ఐ ఓ మూర్తి ఇ-కర్షక్ పంట నమోదు విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రైతు ల పంట నమోదు కొరకు కావలసిన ఆధార్ కార్డు , పట్టాదారు పాసు బుక్, మొబైల్ నెంబరు, కౌలు రైతు అయినచో సిసి ఆర్సి కార్డు, ఎండోమెంట్ ,ఆర్ ఓ ఎఫ్ ఆర్ తదితర వివరాలను సేకరించాలన్నారు. ఉమ్మడి అజమాయిషీ ద్వారా నమోదు చేసిన తర్వాత బయోమెట్రిక్ ప్రామాణీకరణ ద్వారా ప్రతి రికార్డు ఆమోదించడం జరుగుతుందన్నారు. ఇ-కర్షక్ నమోదు లో ఆ గ్రామం లో రైతు సాగు చేసు కుంటున్న అంతర పంటలు, మిశ్రమ, చిరు ధాన్యాలు, ఉద్యాన, మల్బరీ, చేపలు, రొయ్యలు సాగును నమోదు చేయాలన్నారు. పంట నమోదు అయిన తర్వాత సంబంధిత రైతు కు రిజిస్ట్రేషన్ నంబరు వస్తుందన్నారు. మండల స్థాయిలో సిబ్బందికి ఈ శనివారం శిక్షణ ఇవ్వాలని, సోమవారం నుండి షెడ్యూల్ ప్రకారం ఇ-క్రాప్ నమోదు ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్ డీ వో లు సీతారామారావు, లక్ష్మీ శివ జ్యోతి, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, మత్స్య శాఖ డిడి లక్ష్మణరావు, ఉద్యాన , పట్టు పరిశ్రమల శాఖల అధికారులు, మండల తాసిల్దార్ లు, ఎన్ ఐ సి పాషా, తదితరులు హాజరయ్యారు.

### ప్రధానికి రఘురామకృష్ణంరాజు మరో లేఖ

అమరావతి : 81 కోట్ల మంది పేదల ఆకలి తీర్చినందుకు ధన్యవాదాలు అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు లేఖ రాశారు. ప్రధాని మోదీపై లేఖలో రఘు రామకృష్ణంరాజు ప్రశంసలు కురిపించారు. వ్యవసాయ రంగానికి రూ.లక్ష కోట్లు కేటాయించడంపై ప్రధానికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీలో లో చేరిన బీజేపీ యూత్ సెక్రటరీ పిట్ట సతీష్



మురళీనగర్ : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర బి.జె.పి యూత్ సెక్రెటరీ పిట్టా సతీష్ మరియు 20 మంది యువకులు చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నంబాళ్ల.రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిడెన్ స్ప్రౌట్స్ మానసిక వికలాంగులకు అన్నదానం



ఎంవీపీ కాలనీ : విశాఖపట్నం లో ఎంవీపీ సెక్టార్ 12 లో హిడెన్ స్ప్రౌట్స్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల లో పిల్లలతో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ వారికి భోజనం స్వయంగా వడ్డించి, వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. పెదవాల్తేర్ చెందిన నీలాపు కొండమ్మ మొదటి వర్థంతి సందర్భంగా కుమారుడు వైసీపీ 17 వార్డ్ యువజన అధ్యక్షుడు రమణారెడ్డి తన తల్లి జ్ఞాపకా ర్థం భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అవకాశం ఉన్నమేరకు ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ప్రతి మనిషి వారికి తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కండిపల్లి శ్రీను, వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి లావణ్య నాగరాజు, ఎ.యు ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు లక్షణరెడ్డి, పండ శ్రీను, ప్రసాద్ రెడ్డి, శ్రీధర్,శివ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఈనెల 30 నాటికి నాడు నేడు పనులు పూర్తి

- జి.కె.వీధి ఏకలవ్య ప్రిన్సిపాల్ కు చార్జిమెమో జారీ
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రెండు ఇంక్రిమెంట్లు కోత
- ప్రభుత్వ పనులకు ఆటంకం కల్పిస్తే క్రిమినల్ కేసులు
- ఇంజనీర్లు, ఉపాధ్యాయుల పనితీరుపై అసంతృప్తి
- విధులకు హాజరు కాకుండా రోడ్ల మీద కనబడితే చర్యలు

### ఐటిడి ఏపిఓ డా. వేంకటేశ్వర్ సలిజాముల హెచ్చరికలు జారీ




పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బడి నాడు నేడు పనులను ఈనెల 30 వతేదీ లోగా పూర్తి చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డా. వేంకటేశ్వర్ సలిజాముల ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేయకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారన్నారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో నాడు నేడు పనుల పురోగతిపై ఎం. ఇ. ఓలు, ఏ టి డబ్ల్యూ ఓలు, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. ఓ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో అలసత్వం ప్రదర్శించే ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. పాఠశాలల పని వేళల్లో ఉపాధ్యాయులు రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదన్నారు. నేను రోజు నాలుగు పేపర్లు చదువుతాను, ఇబ్బందులుంటే ముందుగా అనుమతి పొంది ఫిర్యాదులు సమర్పించాలన్నారు. ఏ పని లేకుండా ఐడిడి ఏ కు రాకూడదన్నారు. నేను ఎవర్ని సస్పెండ్ చేయను పనితీరు సక్రమంగా లేకపోతే రెండు ఇంక్రిమెంట్లు కోత తప్పదన్నారు. నాడు - నేడు పనులకు అవసరమైన నిర్మాణ పు సామగ్రి కొనుగోలులో నిర్దిష్టమైన ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రహరీ గోడల పురోగతి సాధించడంలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. పెదవలస, ముంచింగ్ పుట్టు ప్రాధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. నాడు నేడు పనులకు ఇసుక కొరత లేకుండా తాహశీల్దారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. పనుల్లో నాణ్యమైన ఇసుక వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ పనులకు ఆటంకం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యాకమిటీ అధ్యక్షులకు నాడు నేడు పనులపై అవగాహన కల్పించాలన్నారు.

సమగ్ర శిక్షా ఎపి సి బి.మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ మనబడి నాడు నేడు లో ఎంపిక చేసిన పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. తాగునీటి సదుపాయాలు, విద్యుత్, మరుగుదొడ్ల నిర్మాణాలు, రంగులు పనుల్లో నాణ్యతలు పాటించాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వారు నిర్దేశించిన ప్రమాణాలు పాటించాలని చెప్పారు. మండల విద్యాశాఖాధికారులు నాడు నేడు రికార్డులను ఆడిట్ చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వర రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.విజయ కుమార్, గిరిజన సంక్షేమశాఖ ఇ ఇ లు కె. వి. ఎస్ . ఎన్.కుమార్, జి. మురళి, 11 మండలాల ఏటిడబ్ల్యూ ఒలు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com